KANCHARLA
మనసులో మాట
సంచలన తెలుగు దిన పత్రిక
అమరావతి


| ఎన్టీఆర్ | కృష్ణా | గుంటూరు |
| --- | --- | --- |
| పల్నాడు | బాపట్ల | ప్రకాశం |

శనివారం 11 ఏప్రిల్ 2026 పేజీలు : 8



# పల్నాడు మెడికల్ కళాశాల

## జిల్లా వ్యాప్తంగా మైలేజి తీసుకొస్తుందంటోన్న మేధావులు



- అనాదిగా హస్పటల్ కోసం ఇబ్బంది పడిన పల్నాడు వాసులు
- హస్పటల్ ప్రాంభమైతే వచ్చే మైలేజి ఎవరికీ..?
- వైసిపి హయాంలో శాక్షన్,60 శాతం పూర్తి
- పిపిపి లోకి వెళ్ళకుండా సిఎంతో మాట్లాడిన ఎమ్మెల్యే యరపతినేని
- పూర్తయ్యేంత వరకు నిరంతరం పర్యవేక్షించిన యరపతినేని
- మే నెల మొదటి వారంలో ఓపి కి సన్నాహాలు
- మే మాసంలో సిఎం చంద్రబాబుతో ప్రారంభోత్సవానికి సన్నాహాలు
- కళాశాల,హస్పటల్ ప్రారంభం అయితే మైలేజి టిడిపికా.. వైసిపికా..?

# గేమ్ చేంజర్

## కానున్న పల్నాడు రాజకీయం

**అమరావతి, పొలిటికల్ బ్యూరో (మనసులో మాట)**


రాష్ట్రంలో జరుగుతోన్న కొన్ని అంశాలు రాజకీయ స్థితిగతులనే మార్చి వేస్తాయి. అందులో కొన్ని మంచి అంశాలు ఉండవచ్చు.. విస్తృత ప్రచారంతో పార్టీ విజయావకాశాలనే దెబ్బతీయవచ్చు. అయితే రెండింటిలో మంచి..చెడుకు అనేక తారతమ్యాలు ఉంటాయి. ఈ విషయంలో తాము చేస్తున్న పనులకు సంబంధించి ప్రజలలో వచ్చే మైలేజి కోసం ఎదురు ఎలాంటి సందేహం లేదు. ఈనేపథ్యంలో రాష్ట్రానికి వచ్చిన 17 మెడికల్ కళాశాల విషయంలో ఎవరికి మైలేజి వస్తుందన్న విషయంలో ఇప్పటికే ప్రధాన రెండు పార్టీలు ఇటు టిడిపి అటు వైసిపిల మధ్య క్రెడిట్ కొట్లాట జరుగుతోంది. ముఖ్యంగా 660 నుంచి 80 లేదా 100 శాతం పూర్తయిన వాటి విషయంలో మాటల యుద్ధం చోటుచేసుకుంటోంది. ముఖ్యంగా పల్నాడు జిల్లాలోని పిడుగురాళ్ళ మెడికల్ కళాశాల విషయంలో ఇటు వైసిపి అటు టిడిపి మధ్య క్రెడిట్ మాటల యుద్ధం జరుగుతోంది. మెడికల్ కళాశాల రావడానికి ప్రధాన కారణం నేని మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ఇప్పటి వరకు వ్యాఖ్యానిస్తూ వచ్చారు. అయితీ మూడు రోజుల క్రితం మెడికల్ కళాశాల పనుల విషయాన్ని పరిశీలించడానికి వచ్చిన ఎంపి లావు కృష్ణ దేవరాయలు పల్నాడు ప్రభుత్వ మెడికల్ కళాశాల విషయాన్ని పారల్మమెంట్ తొలుత ప్రస్తావించానన్నారు. అదే విధంగా వీటి యొక్క ప్రాధాన్యతను అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తో చెప్పగా ఆయన కేంద్రంతో మాట్లాడం, కేంద్రం సైతం 17 కళాశాలలను మంజూరు చేయటం జరిగిందని ఎంపి లావు కృష్ణదేవరాయలు చెప్పుకొచ్చారు. దీంతో మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ఈ విషయంపై తొలుత ప్రస్తావించలేదని ఎంపి మాటలను బట్టి అర్ధమవుతోంది. అయితే మెడికల్ కళాశాల మంజూరు అయిన తర్వా అప్పటి ఎమ్మెల్యేగా కాసు మహేష్ రెడ్డి చేసిన కృషి మరువలేనిది. కాగా, రాష్ట్రం, కేంద్రం సంయుక్త నిధులతో హస్పటల్ నిర్మాణం జరగాలి. కాని కేంద్రం నిధులతోనే 2024 ఎన్నికల వరకు నిర్మాణం జరిగింది.సుమారు 60 శాతం పూర్తి చేశారు. తరువాత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. హస్పటల్‌ను పిపిపి విధానంలోకి తీసుకురావాలని భావించిన నేపథ్యంలో 60 శాతం హస్పటల్ పూర్తయిందని దీనిని పిపిపి పద్దతిలో వద్దని సిఎం చంద్రబాబుకు ఎమ్మెల్యే యరపతినేని అభ్యర్ధించినట్లు తెలిసింది. ఈ లోగా మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి పిపిపి పద్దతిలోకి పిడుగురాళ్ళ మెడికల్ కాలేజిని తీసుకొస్తున్నారని ఆందోళన చేశారు.

**100 మెడికల్ సీట్లు, 800 మంది సిబ్బంది :**

మెడికల్ కళాశాల వ్యవహారంలో రాజకీయ పార్టీలు క్రెడిట్ కోసం ఆరోపణలు.. ప్రత్యారోపణలు చేసుకుంటుండగా ప్రభుత్వం తన పని తాను చేసుకుపోతోంది. 2026–27 సంవత్సరానికి గాను పిడుగురాళ్ళ మెడికల్ కాలేజికి 100 సీట్ల కేటాయించారు. అదే విధంగా సుమారు 520 మంది సిబ్బందిని నియమించడంతో పాటుగా మరో 237 మంది మెడికల్ , అండ్ టెక్నికల్ స్టాఫ్‌ను నియమించారు. అతి త్వరలోనే 150 మంది స్టాఫ్ నర్సులను, డాక్టర్లను నియమించడానికి నోటిఫికేషన్ ఇచ్చారు. ఏప్రిల్ చివరి నాటికి ప్రక్రియ అంతా పూర్తి చేయాలన్న భావనలో ప్రభుత్వం, ఎమెల్యే యరపతినేని ప్రయతానలు చేస్తున్నట్లు తెలుస్తోంది.ఏప్రిల్ చివరి వారం కాని, మే రెండవ వారంలో అవుట్ పేషెంట్(ఓపి) సేవలు అందుబాటులోకి రానున్నాయి.

**మే నెల చివరి వారంలో సిఎంతో ప్రారంభంకు ప్రయత్నాలు:**

పిడుగురాళ్ళ మెడికల్ కళాశాల, హస్పటల్‌ను మే నెల చివరి వారంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో శంఖు స్థాపన చేయించాలని ఎమ్మెల్యే యరపతినేని యోచిస్తున్నాట్లు సమాచారం ఉంది. పల్నాడుకే మణి హారంగా నిలిచిన పేదల ప్రభుత్వ హస్పటల్ ప్రారంభం అయితే కూటమి ప్రభుత్వానికి రాజకీయంగా క్రెడిట్ వస్తుందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఎన్నికలు ఇంకా మూడేళ్ళు ఉన్న నేపథ్యంలో కూటమి ప్రభుత్వం దీనిని ప్రారంభించి పల్నాడులో మళ్ళీ విజయదుందిమి మోగించాలని భావిస్తోంది. ఎన్నో ఏళ్ళ నుంచి సరైన వైద్య సౌకౌర్యంలేక ఇబ్బందులు, మనుషులను కోల్పోయిన పల్నాడు ప్రజలకు పిడుగురాళ్ళ ప్రభుత్వ వైద్య కళాశాల సంజీవని ఇస్తుందన్న భరోసాతో ఉన్నారు. ఈవిషయంలో విస్తృతంగా కృషి చేసిన యరపతినేని శ్రీనావాసరావుకు ఈ క్రెడిట్ దక్కుతుందనడంలో ఏ మాత్రం సందేహం లేదు.




### బరితెగిస్తున్న సోషల్ మీడియాకు

# ముకు‘తాడు’..!!

- హైకోర్టు ఆగ్రహంతో స్పందించిన సర్కార్
- సిఎంపై అనుచిత వ్యాఖ్యలు చేయడమేమిటీ అంటోన్న హైకోర్టు
- ముఖ్యమంత్రిని అంటే 5 కోట్ల ఆంధ్రుల అవమానించినట్ల
- పోస్టుల పట్ల పోలీసులు ఉదీసీనంగా వ్యవహరించవద్దు
- గతంలో న్యాయస్థానం మీద వ్యాఖ్యలు చేసినప్పుడే కేసులు పెట్టాలి
- వ్యక్తిగత హననంకు పూనుకుంటోన్న వైనం
- స్వీయ నియంత్రణ లేకపోవడమే విస్తృంఖలత్వం
- వాక్ స్వాతంత్ర్యం పేరుతో విచ్చల విడి వ్యాఖ్యలు
- ఆ పార్టీ..ఈ పార్టీ కాదు అన్నీ పార్టీలదీ అదే దారి
- నియంత్రణ చట్టాలు లేకపోతే మరింత బరితెగింపు

**అమరావతి, పొలిటికల్ బ్యూరో (మనసులో మాట)**

సోషల్ మీడియాలో విస్తృంఖల ఫోస్టులపై కఠిన చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం సిద్దమవుతోంది. వాక్ స్వాతంత్ర్యం పేరుతో విచ్చల విడిగా విధ్వంసకర పోస్టులు పెడుతోన్న నేపధ్యంలో శుక్రవారం హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. సోషల్ మీడియా కేసుల్లో తనపై జారీ చేసిన లుకౌట్ నోటీసులు రద్దు చేయాలని కోరుతూ వైసిపి సోషల్ మీడియా ఇన్‌చార్జు సజ్జల భార్గవ్ రెడ్డి దాఖలు చేసిన పిటీషన్‌పై విచారణ సందర్భంగా న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ విషయంలో పోలీసుల ఉదాశీసతపై అసంతృప్తి వ్యక్తం చేసింది. సోషల్ మీడియాపై ఉదాశీతగా ఉండటంతో సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి మీదనే పోస్టులు పెడుతున్నారు. అలా పెట్టడమంటే 5 కోట్ల ఆంధ్రప్రజలపై పెట్టడమేనన్న అభిప్రాయాన్ని న్యాయస్థానం వెలిబుచ్చిందంటే సోషల్ మీడియా ఎంత తెగించిందో అర్థం చేసుకోవచ్చు.

**కొత్త పుంతలు తొక్కుతోన్న సోషల్ మీడియా**

సోషల్ మీడియా..బలమైన వేధిక. సామాజిక అంశాలను ప్రజలకు అత్యంత వేగంగా చేరవేసే సోషల్ మీడియా సాంకేతికంగా కిత్త పుంతలు తొక్కుతోంది. ఈ వేధిక ద్వార వ్యాపార అభివృద్ధికి నైపుణ్యాల పెంపునకు దోహదపడుతోంది. దీనిని ఉపయోగించు కుని ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి ఉపయోగపడింది. అయితే, రాజకీయ పార్టీలు సోషల్ మీడియాలో ప్రవేశించి విస్తృంఖలం చేశాయి. తమది గొప్ప రాజకీయ పారీ లని చెప్పుకుంటూనే ప్రత్యర్థులను కించ పరుస్తున్నాయి. దీనికి త్రిగా ఆయా పార్టీలు ఒకరిపై ఒకరు బురద చల్లుకుని స్థాయికి దిగజారాయి. ఒక్కొక్క పార్టీకి సోషల్ మీడియాతోపాటుగా ,యూటూబ్ చానల్స్ సుమారు 200 నుంచి 300 ఉన్నట్లు తెలుస్తోంది. కాగా, సోషల్ మీడియా కోసం వందల కోట్లను వెచ్చిస్తున్న పార్టీలు వాటి స్వీయ నియంత్రణ లేకుండా చేసుకుంటున్నాయి. ఎవరు అధికారంలో ఉంటే వారిదే పై చేయిగా మారుతోంది. అధికార,ప్రతిపక్ష పార్టీల సోషల్ మీడియా లు ప్రత్యర్థుల వ్యక్తిత్వ హననికి పాల్పడుతున్నాయి. వారికి కౌంటర్ ఇచ్చిన ప్రతిపక్ష సోషల్ మీడియా యాక్టివిస్టులపై కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తున్నారన్న వాదన కూడా ఉంది. సోషల్ మీడియా యాక్టివిస్టులు ఏ పార్టీ అయినా విస్తృంఖలంగా పోస్టులు పెడితే పార్టీల కఠీతంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. అధికారంలో ఉన్నాం కదా అని ప్రత్యర్థులపై కేసులు నమోదు చేస్తే రేపు వారు అధికారంలోకి వచ్చినప్పుడు వారు కూడ ఇదే పని చేస్తారన్న విషయాన్ని మర్చిపోకూడదు.

# ప్రకృతి సాగు విధానంలో న్యూట్రి గార్డెన్స్‌తో ఆరోగ్యకరమైన జీవనం

## - జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా



**పల్నాడు, ఏప్రిల్ 10,(మనసులో మాట):** జిల్లా కేంద్రంలోని గుర్రం జాషువా మీటింగ్ హాల్లో న్యూట్రి గార్డెన్స్, కిచెన్ గార్డెన్స్, సూర్య మండలం, ఏటీఎం మోడల్స్, టెర్రస్ గార్డెన్స్, కమ్యూనిటీ గార్డెన్స్, బయో-రిసోర్స్ సెంటర్లపై శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సమగ్ర శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో స్పెషల్ కలెక్టర్ మనోజ్, అమల కుమారి , ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, మెప్మా , డీఆర్డీఏ, ఐసిడిఎస్,డీపీఓ , ఎంపీడీఓ లు, ఎంసి లు, ఏపీఎం లు, ఎంఈఓ లు, సిడిపిఒ లు, సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు. పురుగుమందుల అవశేషాలు లేని ఆరోగ్యకరమైన ఆహారం అందించడం, ప్రతి కుటుంబం స్వయంగా ఆహారాన్ని పండించుకోవడం, రసాయన రహిత వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం ఈ శిక్షణ ప్రధాన ఉద్దేశ్యంగా నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజర్ కె. అమలుకుమారి మాట్లాడుతూ, రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగం వల్ల నేల నాణ్యత దెబ్బతినడం, ఆరోగ్య సమస్యలు పెరగడం వంటి సమస్యలను వివరించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా నేల సారాన్ని కాపాడుతూ తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు సాధ్యమవుతాయని తెలిపారు. న్యూట్రి గార్డెన్స్, కిచెన్ గార్డెన్స్, సూర్య మండలం, ఏటీఎం మోడల్స్, టెర్రస్, కమ్యూనిటీ గార్డెన్స్ ప్రాముఖ్యతను వివరించారు. చిన్న స్థలంలోనే పలు రకాల కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు సాగు చేయవచ్చని చెప్పారు. సూర్య మండలం మోడల్‌లో పంటల శాస్త్రీయ అమరిక వల్ల తక్కువ నీటితో అధిక దిగుబడులు సాధ్యమవుతాయని, ఏటీఎం మోడల్ ద్వారా నిరంతర ఆదాయం పొందవచ్చని వివరించారు. ఇంటి వద్ద పండించిన ఆహారం రసాయన రహితంగా ఉండటం వల్ల కుటుంబ ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు, అదనపు ఉత్పత్తిని విక్రయించి ఆదాయం పొందవచ్చని సూచించారు. ప్రతి గ్రామంలో ప్రతి కుటుంబం కనీసం ఒక కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ కృతిక శుక్ల మాట్లాడుతూ, పాఠశాలలు, అంగనవాడి కేంద్రాలు, కళాశాలలు ఎస్ హెచ్ జి మహిళల వద్ద అందుబాటులో ఉన్న స్థలాన్ని వినియోగించి న్యూట్రి గార్డెన్ మోడల్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రజలు రోజువారీగా పోషక విలువలతో కూడిన ఆహారం పొందేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. చిన్నపిల్లలకు అంగనవాడి కేంద్రాల ద్వారా పోషకాహారం అందించడం అత్యంత అవసరమని, చిన్న వయస్సు నుంచే ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లు పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. న్యూట్రి గార్డెన్స్ ప్రోత్సాహం కోసం గ్రామ స్థాయిలో పోటీలు నిర్వహించి మొదటి, రెండవ, మూడవ బహుమతులు అందజేయాలని సూచించారు. బయో-రిసోర్స్/ఇన్‌పుట్ సెంటర్ల ఏర్పాటు, పాయింట్ పర్సన్స్ బాధ్యతలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. శిక్షణలో భాగంగా సూర్య మండల మోడల్, కిచెన్ గార్డెన్, న్యూట్రి గార్డెన్, టెర్రస్ మరియు కమ్యూనిటీ గార్డెన్స్ ఏర్పాటు, విత్తనాల ఎంపిక, నీటి నిర్వహణ, సేంద్రియ ద్రావణాలఎ తయారీపై ప్రాక్టికల్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పోషకాహార భద్రత పెంపొందించడంతో పాటు ప్రకృతి వ్యవసాయం విస్తరణకు, రైతుల ఆర్థిక స్థితి మెరుగుదలకు దోహదం అవుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# ఘనంగా పట్టణ విశ్వబ్రాహ్మణ కమిటీ ప్రమాణ స్వీకారం


## - అధ్యక్ష,కార్యదర్శులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే చదలవాడ



**పల్నాడు, ఏప్రిల్ 10, (మనసులో మాట):** నరసరావుపేట సాయి గ్రాండ్ రెసిడెన్సిలో పల్నాడు జిల్లా అధ్యక్షులు సుతారం వాసు ఆధ్వర్యంలో విశ్వ బ్రాహ్మణ సంఘీయుల సమక్షంలో నరస రావుపేట పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా వేములూ రి రాంబాబు, బొప్పూడి సాయి ఏకగ్రీవం గా ఎన్నికై ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులకు అభినంద నలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణు ల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుం దన్నారు. విశ్వకర్మలు వారి వృత్తులకు సంబంధించి ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను ఉపయోగించు కోవాలని తెలిపారు. రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బీసీల అభ్యున్నతికి పాటుపడుతున్నారని ఈ సందర్భంగా తెలిపారు. ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబుకి విశ్వబ్రాహ్మణ సంఘం తరఫున గౌరవిం చుకుంటూ సన్మానం చేశారు. సుతారం వాసు మాట్లాడుతూ నరసరావుపేటలో ఏకీకృత సంఘం ఏర్పాటైనందుకు ఆనందంగా ఉందని , ఇప్పటివరకు అందరి సహకారంతో సంఘం తరఫున తలపెట్టిన కార్యక్రమాలు దిగ్విజయంగా పూర్తి చేయడం జరిగిందని పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమాలను కొనసాగించేందుకు నూతన కమిటీ అధ్యక్షులు వేములూరి రాంబాబు, ప్రధాన కార్యదర్శి బొప్పూడి సాయి లకు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘీయులు పాల్గొన్నారు.

# రైల్వే ఆర్వోబీ,ఆర్యూబీలను పూర్తి చెయ్యండి

## - జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా



**పల్నాడు,ఏప్రిల్ 10,(మనసులో మాట):** జిల్లాలో భారత రైల్వే సంస్థ చేపట్టిన ఆర్వోబీ రోడ్ ఓవర్ బ్రిడ్జి, ఆర్యూబీ రోడ్ అండర్ బ్రిడ్జి ల నిర్మాణాలు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం ఆర్వోబీ, ఆర్యూబీల నిర్మాణాలపై జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ భూముల్లో నిర్మాణాలు తొలగించిన చోట సంబంధిత వ్యక్తులకు పరిహారం చెల్లించాలన్నారు. ఆర్వోబీ, ఆర్యూబీ నిర్మాణాలు చేపట్టే సమయంలో వర్షపు నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సంబంధిత టెక్నీషియన్ల వివరాలు స్థానికులకు కనిపించేలా ప్రదర్శించాలన్నారు. నిర్మాణాలు చేపట్టేందుకు అన్ని అనుమతులు ఉన్నపటికీ క్షేత్ర స్థాయిలో పనులు ప్రారంభానికి నోచుకోవడం లేదన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సంజనా సింహా, డి.ఆర్.ఓ నారదముని,ఆర్డీవో మురళీకృష్ణ, రైల్వే శాఖ అధికారులు పాల్గొన్నారు.

### బాలల పరిరక్షణ ఆధీనంలో

# గుర్తుతెలియని పాప



**పల్నాడు, ఏప్రిల్ 10,( మనసులో మాట):** కోటప్పకొండ ప్రాంతంలో సుమారు 3 సంవత్సరాల వయస్సు గల ఒక పాపను తోడు-నీడ వృద్ధాశ్రమం ప్రక్కన గమనించడమైనది. ఆ పాప ఎవరో తెలియకపోవడంతో పాటు, మాట్లాడలేని స్థితిలో ఉన్నది. తోడు-నీడ వృద్ధాశ్రమ నిర్వాహకులు అనురాధ రెడ్డి ఈ విషయాన్ని జిల్లా బాలల పరిరక్షణ విభాగానికి చరవాణి ద్వారా తెలియజేయగా, అనంతరం ఆ పాపను నరసరావుపేట రూరల్ పోలీస్ స్టేషన్లో అప్పగించబడినది. జిల్లా బాలల పరిరక్షణ విభాగం, నరసరావుపేట అధికారులు ఆ పాపను తీసుకొని నరసరావుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించడం జరిగింది. అనంతరం బాలల సంక్షేమ సమితి గుంటూరు ముందు వర్చువల్ విదానంలో హాజరు పరచగా, వారు ఆ పాపను నరసరావుపేట శిశు గృహంలో ఉండాలని ఆదేశించారు. ఈ పాపకు సంబంధించిన తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు లేదా బంధువులు ఎవరైనా ఉన్నచో. తగిన ఆధారాలతో ప్రచురితమైన నాటి నుండి నెల రోజుల లోపు జిల్లా బాలల పరిరక్షణ అధికారి డి.శౌరి రాజు ని చరవాణి నంబర్: 8919164537 సంప్రదించవలని కోరారు.

KANCHARLA
మనసులో మాట
సంచలన తెలుగు దిన పత్రిక
రాయలసీమ
కర్నూలు | అనంతపురం
చిత్తూరు | కడప
శనివారం 11 ఏప్రిల్ 2026 పేజీ : 3

ముఖ్యమంత్రి మార్గదర్శకత్వంలో

# సూర్య ఘర్

## పథకం వేగంగా అమలు



- ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ పి. అయూబ్ ఖాన్
- ఎస్సీ, ఎస్టీ ఉచిత సోలార్ పథకంపై డైరెక్టర్ అయూబ్ ఖాన్ సమీక్ష సమావేశం
- నెల్లూరులో 12,000 సోలార్ ఇన్‌స్టాలేషన్స్ లక్ష్యం వేగవంతం చేయాలని ఆదేశాలు
- జిల్లాకు రూ. 390.40 కోట్ల వ్యయం యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలి
- అధికారులు వెండర్స్ సమన్వయంతో లక్ష్య సాధనకు పిలుపు
- ప్రతి వినియోగదారునికి 2 కిలోవాట్ల సోలార్ వ్యవస్థ ఒక్కో కనెక్షన్‌కు రూ.1.20 లక్షల వ్యయం
- ముఖ్యమంత్రి మార్గదర్శకత్వంలో “సూర్య ఘర్” పథకం వేగంగా అమలు
- ఫీల్డ్ స్థాయిలో పర్యవేక్షణ పెంచాలి వినియోగదారుల అవగాహన కీలకం
- ఆర్‌డీఎస్‌ఎస్ పనులు వేగంగా ప్రతి గ్రామానికి త్రీఫేజ్ విద్యుత్ లక్ష్యం
- స్మార్ట్ మీటర్లపై అపోహలు తొలగించాలి ఖచ్చితమైన బిల్లింగ్‌కు హామీ:డైరెక్టర్ అయూబ్ ఖాన్ వెల్లడి

మిగతా వార్త 4 లో



వైకాపా పంచాయతీ కన్వీనర్ శంకర్ రెడ్డి తోపాటు

# 25 కుటుంబాలు టిడిపిలో చేరిక

**పలమనేరు ఏప్రిల్ 10 ( మనసులో మాట) :** వి.కోట మండలం బైరుపల్లిలో వైకాపా పంచాయతీ కన్వీనర్ శంకర్ రెడ్డి తోపాటు 25 కుటుంబాలు వైకాపాన్ని వీడి ఎమ్మెల్యే అమరనాథరెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు వేసే ఆయన ఆహ్వానించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సిసి రోడ్డును ప్రారంభించిన ఆయన వైకాపా నేతలపై ఘాటైన విమర్శలు చేశారు. ముఖ్యంగా రాజధాని అంశంలో జగన్మోహన్ రెడ్డి మాట్లాడిన అంశంపై నియోజకవర్గం వైకాపా నేత చేసిన విమర్శలపై ఆయన ప్రతిస్పందిస్తూ ఘాటైన విమర్శలు గుప్పించారు. ఈ కార్యక్రమాలలో జిల్లా పార్టీ అధ్యక్షులు షణ్ముఖ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సునీల్ చౌదరితో పాటు మండల కూటమి నాయకులు పాల్గొన్నారు.

టీపీ గూడూరులో సోమిరెడ్డి ప్రజాదర్బార్ - మొత్తం 85 అర్జీలు రాగా

# అధిక శాతం రెవెన్యూ సమస్యలపైనే

- మండల పరిషత్ కార్యాలయంలో అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే సోమిరెడ్డి
- ప్రతి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి బాధితులకు న్యాయం చేయాలని అధికారులకు సోమిరెడ్డి ఆదేశం
- వైసీపీ పాలనలో కక్షసాధింపు చర్యలతో రికార్డులు మార్చేయడంతోనే రెవెన్యూ సమస్యలు ఎక్కువయ్యాయని వెల్లడి
- లేఅవుట్లలో 10 శాతం ఓపెన్ స్పేస్ ను కాపాడటానికి వివిధ శాఖల సమన్వయంతో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ కు సూచన



**సర్వేపల్లి / తోటపల్లి గూడూరు ఏప్రిల్ 10 (మనసులో మాట)..** సర్వేపల్లి నియోజకవర్గంలోని తోటపల్లి కోట మండలంలో సర్వేపల్లి శాసన సభ్యులు చంద్రమోహన్ రెడ్డి శుక్రవారం ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాదర్బర్ ఒక్క రోజే కాదు కార్యాలయంలో నిత్యం ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తుంటానన్నారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు పరిష్కార ప్రక్రియను ఫాలోఅప్ చేస్తుంటామని తెలిపారు. తాజా గణాంకాల ప్రకారం 2600 అర్జీలతో పీజీఆర్ఎస్ లో సర్వేపల్లి రాష్ట్ర స్థాయిలో 9వ స్థానంలో ఉందన్నారు. సమస్యలను తెలుసుకోవడమే కాదు...వాటిని పరిష్కరించే విషయంలోనూ రాజీ పడటం లేదన్నారు . కూటమి ప్రభుత్వం వచ్చాక మొదటి సారిగా గిరిజనుల సమస్యల పరిష్కారం కోసం చెముడుగుంట శ్రిడ్స కళ్యాణ మండపంలో స్పెషల్ గ్రీవెన్స్ నిర్వహించామని తెలిపారు. కలెక్టర్ తో పాటు వివిధ శాఖల ఉన్నతాదికారులు ఆ సమావేశానికి హాజరై గిరిజనుల సమస్యలను తెలుసుకున్నారు ఆ తర్వాత ప్రతి మండలం లోనూ ప్రజాదర్బార్ లు నిర్వహిస్తూ వస్తున్నామన్నారు. స్పెషల్ గ్రీవెన్స్ ద్వారా 3 వేల మంది గిరిజనులకు ఆధార్ కార్డులు ఇప్పించాం. ఈ కార్యక్రమ స్ఫూర్తితో అప్పటి కలెక్టర్ ఆనంద్ జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక క్యాంపులు నిర్వహించి 11 వేల మంది గిరిజనులకు ఆదార్ కార్డులు ఇప్పించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందేందుకు అన్ని అర్హతలు ఉన్నప్పటికీ ఆదార్ కార్డు లేక గిరిజనులు వాటిని పొందలేకపోతున్నారన్నారు. ప్రజా దర్బార్ కార్యక్రమాల్లో రెవెన్యూ శాఖకు సంబంధించిన సమస్యలే ఎక్కువగా వస్తున్నాయన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో కక్ష సాధింపు చర్యల్లో భాగంగా వేలాది ఎకరాల భూములను వివాదాస్పదం చేశారనీ తెలిపారు. ఆ సమస్యలకు సంబంధించే అధిక శాతం అర్జీలు సమర్పిస్తున్నారు. కోట్ల విలువైన ఇరిగేషన్ భూములు కూడా ఆక్రమణలకు గురైవున్నాయన్నారు. ప్రతి లేఅవుట్ లో 10 శాతం ఓపెన్ స్పేస్ ను కాపాడేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని కలెక్టర్ ను కోరుతున్నాం లేఅవుట్ వేసిన యజమానులే ఓపెన్ స్పేస్ ను ఆక్రమించడమో, అమ్ముకోవడమో చేస్తుండటం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని శాఖలను భాగస్వాముల్ని చేసి ఓపెన్ స్పేస్ స్వాధీనం చేసుకునేలా కలెక్టర్ చర్యలు తీసుకోవాలన్నారు.రెవెన్యూ అధికారులు తమ వద్దకు వచ్చే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే బాధ్యత తీసుకోవాలని సూచిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు టిడిపి నాయకులు కార్యకర్తలు అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను సన్మానించిన

# ముస్లిం మత పెద్దలు



**పలమనేరు ఏప్రిల్ 10 (మనసులో మాట) :** వీ.కోట మండలంలోని పలు మసీదులకు చెందిన ముస్లిం మత పెద్దలు ఎమ్మెల్యే అమర్నాథ రెడ్డిని శుక్రవారం కలిసి ఘనంగా సన్మానించారు. వీకోట మండల పర్యటనలో ఉన్న ఎమ్మెల్యేను వారు ముమ్మిడేర్లపల్లిలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. వీ.కోట లోని కరప్పల్లె కాలనీ -2 నందు మండల పరిధిలోని ఇమామ్ లకు ఇంటి స్థలాలను అడిగిన వెంటనే మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఇదివరకే మసీదు నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని కేటాయించడంపై కూడా వారు హర్షం వ్యక్తం చేశారు. త్వరలో మసీదును పూర్తి చేసి ప్రారంభోత్సవానికి ఆహ్వానిస్తామని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఎమ్మెల్యేను కలిసి సన్మానించిన వారిలో ఇమామ్ లు సాధిక్ హజరత్, అఫ్రోజ్,జాఖా, రఫిక్, రియాజ్, అశ్రఫ్ అలీ, మౌలానా అబ్దుల్ కయ్యూమ్ లతోపాటు టిడిపి మైనారిటీ నాయకులు అకమల్,అఖిల్ అహ్మద్, రూహుల్లా, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు షణ్ముఖ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సునీల్ చౌదరి, పలమనేర్ ఏఎంసి చైర్మన్ రాజన్న తదితరులు పాల్గొన్నారు.



# మర్యాదపూర్వకంగా..

## మన ఊరికి మన ఎమ్మెల్యే ప్రోగ్రాం నందు కలసిన పెద్దపంజాణి నాయకులు

**పలమనేరు ఏప్రిల్ 10( మనసులో మాట) :** మన ఊరికి మన ఎమ్మెల్యే ప్రోగ్రాం జరుగుతున్న సందర్భంగా వీకోట మండలంలోని బేరుపల్లి పంచాయితీలో పలమనేరు మాజీ మంత్రి, శాసనసభ్యులు ఎన్. అమర్నాథరెడ్డిని శుక్రవారం సాయంకాలం మర్యాద పూర్వకంగా కలిసిన పెద్దపంజాణి మండలం తుర్లపల్లి పంచాయతీకి చెందిన టిడిపి నాయకులు పగడాల ప్రవీణ్, బాలాజీ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా విజేత ఇంగ్లీష్ మీడియం స్కూల్లో...

# వార్షికోత్సవ వేడుకలు

**సర్వేపల్లి/ పొదలకూరు ఏప్రిల్ 10 (మనసులో మాట)..** పొదలకూరు పట్టణం లోని విజేత ఇంగ్లీష్ మీడియం స్కూల్లో గురువారం రాత్రి వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.వివిధ రకాల వేషధారణలతో ఆకట్టుకున్న చిన్నారులు.సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించటానికి వచ్చిన తల్లిదండ్రులతో కిక్కిరిసిన పాఠశాల ప్రాంగణం.కల్చరల్ ఫేస్ట్ లో వీక్షించడానికి భారీగా వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులు, వీక్షకులు.చదువుతోపాటు అన్ని రంగాలలో విజేత విద్యార్థులను ముందు ఉంచుతున్న గంగవరపు కామాక్షి కి ప్రత్యేక అభినందనలు.పొదలకూరు పట్టణంలోని కార్పొరేట్ కు ధీటుగా విజేత అకాడమిక్ వేదికపై కరాటే ప్రయోగలను చేసిన విజేత స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులు. ఈ వేడుకల్లో పొదలకూరు స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎస్కే హనీఫ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. విద్యార్థుల డాన్స్ లతో, సాంస్కృతిక కార్యక్రమాలతో తల్లిదండ్రులను, మరియు ప్రేక్షకులను సంతోషపెట్టిన విద్యార్థినీ, విద్యార్థులు.ఐఐటి మరియు అబాకస్ ఇంచార్జి వెంకటేశ్వర్లు విద్యార్థులచే వేదికపై అబాకస్ ప్రశ్నలు విడివిడిగా అడిగి సమాధానం తెలుసుకొని వారిని అభినందించారు. అలాగే ఐఐటి అకాడమిక్ ప్రోగ్రాంలో పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ తో పాటు మెమెంటోల ప్రధానం చేశారు.కరాటే లో శిక్షణ పొంది అత్యుత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రధానం చేసిన ఎస్ఐ హనీఫ్ అందజేశారు.ఐఐటి మరియు అబాకస్ స్కూల్ లెవెల్ లో ప్రతిభ చూపిన విద్యార్థినీ, విద్యార్థులు.అదేవిధంగా భరత వేదముగా అంటూ నాట్య ప్రదర్శన చేస్తూ జ్యోతిని శిరస్సు పైన పెట్టి నాట్యం చేసిన విజేత విద్యార్థిని. తమ పాఠశాల అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తున్న ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపిన గంగవరపు కామాక్షి. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ,విద్యార్థులు మరియు తల్లిదండ్రులు, ముఖ్య అతిథులు పాల్గొన్నారు.

## గంగమ్మ గుడి వద్ద అన్నదానం



పలమనేరు ఏప్రిల్ 10( మనసులో మాట ):గంటవూరు లోని బీసీ కాలనీ వెలసియుండు శ్రీ తిరుపతి గంగమ్మ గుడిలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించినారు. అనంతరం వచ్చిన భక్తులకు శ్రీ తిరుపతి గంగమ్మ గుడి చైర్మన్, స్వర్ణ నంది అవార్డు గ్రహీత డాక్టర్ మురుగన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి మంగళవారం, శుక్రవారం వారంలో రెండు రోజులు గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

## ముఖ్యమంత్రి మార్గదర్శకత్వంలో

# సూర్య ఘర్

## పథకం వేగంగా అమలు



**నెల్లూరు బ్యూరో (మనసులో మాట ) ఏప్రిల్ 10:** ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఋూఋూణజూ) డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) పి. అయూబ్ ఖాన్ శుక్రవారం జిల్లాలో ఎస్సీ, ఎస్టీ వినియోగదారులకు అమలు చేస్తున్న ఉచిత సోలార్ పథకం పురోగతిపై ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ మరియు వెండర్స్‌తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కార్పొరేట్ ఆఫీస్ చీఫ్ జనరల్ మేనేజర్ ముదిగుండ ఉమాపతి, జనరల్ మేనేజర్ వి. విజయన్, జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ కె. రాఘవేంద్రం పాల్గొన్నారు.ఈ సందర్భంగా డైరెక్టర్ అయూబ్ ఖాన్ మాట్లాడుతూ, జిల్లాలో ఎస్సీ, ఎస్టీ వినియోగదారులకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత సోలార్ పథకాన్ని వేగవంతంగా అమలు చేయాలని అధికారులకు మరియు వెండర్స్‌కు సూచించారు. ఈ నెల 26వ తేదీ నాటికి 12,000 సోలార్ ఇన్‌స్టాలేషన్స్ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుని, అధికారులు మరియు వెండర్స్ సమన్వయంతో యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ లక్ష్యాన్ని సాధించడం జిల్లాకు ఒక సవాలుగా తీసుకుని కృషి చేయాలని తెలిపారు. ఈ పథకానికి నెల్లూరు జిల్లాకు రూ. 390 కోట్ల 40 లక్షలు కేటాయించగా, మొత్తం డిస్కాం పరిధిలోని 9 జిల్లాలకు ప్రభుత్వం రూ. 2100 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు డిస్కాంలో 5,000 పైగా ఇన్‌స్టాలేషన్స్ పూర్తయ్యాయని, అందులో నెల్లూరు జిల్లాలో 1,100 పూర్తయ్యాయని వివరించారు. జిల్లాకు 65 మెగావాట్ల లక్ష్యాన్ని నిర్దేశించగా, మొత్తం 9 జిల్లాలలో 2,07,836 మంది ఎస్సీ, ఎస్టీ వినియోగదారులకు ఈ పథకం వర్తింపజేస్తూ 416 మెగావాట్ల లక్ష్యాన్ని సాధించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.ప్రతి వినియోగదారునికి 2 కిలోవాట్ల సోలార్ వ్యవస్థను ఏర్పాటు చేస్తూ, ఒక్కో కనెక్షన్‌పై సుమారు రూ. 1.20 లక్షలు ఖర్చు చేస్తున్నట్లు వివరించారు. ముఖ్యమంత్రి గారు స్వయంగా ఈ పథకం మరియు "సూర్య ఘర్" కార్యక్రమంపై సమీక్షలు నిర్వహిస్తున్నారని, ఎక్స్-ఆఫిషియో స్పెషల్ చీఫ్ సెక్రటరీ శ్రీ విజయానంద్ గారు మరియు ఋూఋూణజూ సీఎండీ శివశంకర్ లోతేటి మార్గదర్శకత్వంలో కార్యక్రమం ముందుకు సాగుతోందని తెలిపారు.అలాగే ఫీల్డ్ స్థాయిలో పనులను క్షుణ్ణంగా పర్యవేక్షిస్తూ ఎలాంటి ఆలస్యం లేకుండా అమలు చేయాలని, వినియోగదారులకు అవగాహన కల్పిస్తూ వారి సహకారంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు జిల్లాలో =ఋూ పథకం పనులు రెండవ దశలో వేగంగా కొనసాగుతున్నాయని, ప్రతి గ్రామానికి త్రీఫేస్ విద్యుత్ అందించడం ద్వారా గ్రామీణాభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. ఇది విద్యుత్ రంగంలో ఒక ముఖ్యమైన మార్పుగా అభివర్ణించారు.స్మార్ట్ మీటర్లపై ఉన్న అపోహలను నమ్మవద్దని సూచిస్తూ, ఇవి ఖచ్చితమైన బిల్లింగ్‌ను అందిస్తాయని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలు మరియు వీధి దీపాలకు ఇప్పటికే స్మార్ట్ మీటర్లు అమర్చినట్లు తెలిపారు. వీధి దీపాలు ఆటోమేటిక్‌గా ఆన్/ఆఫ్ అవుతాయని వివరించారు.స్మార్ట్ మీటర్లపై అపోహలు తొలగించాల్సిన అవసరం ఉందని, చెక్ మీటర్లు ఏర్పాటు చేసి వినియోగదారుల సందేహాలు నివృత్తి చేయాలని సూచించారు.వ్యవసాయ విద్యుత్ సేవల మంజూరులో ఎలాంటి ఆలస్యం చేయరాదని స్పష్టం చేస్తూ, నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి అసిస్టెంట్ ఇంజనీర్ రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి సీనియారిటీ మరియు సేవల మంజూరు విషయంపై స్పష్టత ఇవ్వాలని సూచించారు. సీనియారిటీ జాబితాను సెక్షన్ కార్యాలయ నోటీస్ బోర్డులో ప్రదర్శించాలని ఆదేశించారు.విద్యుత్ సరఫరాలో అంతరాయాలు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, లో వోల్టేజ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. విద్యుత్ చౌర్యం నివారణ, లైన్ల పర్యవేక్షణ, చెట్ల కొమ్మల తొలగింపు వంటి చర్యలు క్రమం తప్పకుండా చేపట్టాలని సూచించారు.ట్రాన్స్‌ఫార్మర్ల నిర్వహణను తప్పనిసరిగా నిర్వహిస్తూ, విద్యుత్ ప్రమాదాలు నివారించేందుకు భద్రతా నియమాలు ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ హెడ్‌క్వార్టర్స్‌లో అందుబాటులో ఉండి, అంతరాయం జరగకముందే ముందస్తు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ బాల చంద్ర,భాను నాయక్, శ్రీధర్, రమేష్ చౌదరి, బెనర్జీ, నరేంద్ర రెడ్డి, ప్రసాద్,పరందామయ్య డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ మునీంద్ర, రవికుమార్ అసిస్టెంట్ ఇంజనీర్స్ తిరుపతయ్య, నరసింహారావు,అనంత కుమార్ మరియు జిల్లాలోని వెండర్స్ పాల్గొన్నారు.

# మరోసారి మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే బాలకృష్ణ

## – అరుదైన వ్యాధితో బాధపడుతున్న చిన్నారికి భరోసా!



నందమూరి బాలకృష్ణ నటుడిగానే కాదు మంచి మనసున్న మనిషిగా ఎందరో మన్ననలు పొందుతుంటారు. సినిమాల్లో అభిమానులను అలరిస్తూనే వీలైనప్పుడు పలు సేవా కార్యక్రమాల్లో పాలు పంచుకుంటారు. తాజాగా నట సింహం, పద్మభూషణ్, హిందూపురం ఎమ్యెల్యే నందమూరి బాలకృష్ణ మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. హిందూపూర్ ఎమ్మెల్యేగా ఉన్న ఆయన, తన నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతున్న రెండున్నరేళ్ల చిన్నారి పరిస్థితిపై స్పందించారు. అరుదైన వ్యాధితో బాధపడుతున్న చిన్నారికి అండగా నిలిచారు. ఆర్థికంగా కష్టాల్లో ఉన్న కుటుంబం చిన్నారికి చికిత్స చేయించుకోవడం కష్టంగా మారింది. ఈ విషయాన్ని బాలకృష్ణ దృష్టికి తీసుకువెళ్లారు. హిందూపురం నియోజకవర్గం లేపాక్షి గ్రామ నివాసి నటరాజు దంపతుల కుమారుడు కేయాన్ష్ అద్విక్. వయస్సు రెండున్నర సంవత్సరాలు. చిన్నారి అత్యంత అరుదైన వ్యాధి స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ టైప్ 2తో బాధపడుతున్నాడు. దీంతో కుటుంబసభ్యులు చికిత్స అందిస్తున్నారు. బేబీ కేయాన్స్ అద్విక్ గత 21 నెలలుగా ప్రాణాపాయమైన ఆ అరుదైన వ్యాధితో బాధపడుతున్నాడని బెంగళూరు బాప్టిస్ట్ హాస్పిటల్ వైద్యులు నిర్ధారించారు.అయితే ఈ వ్యాధికి అవసరమైన జీవరక్షక ఔషధం ూఎశూ-101 (ూఋంవఎఅశీస్త్రవఅవ ూఎవజూఋతీజశీజవఎ) అనే మెడిసిన్ భారతదేశంలో తయారు కావడం లేదు. ఇంజెక్షన్ ధర 16 కోట్ల రూపాయలు. ఒక్కసారి మాత్రమే జీవరక్షక ఇంజెక్షన్ ఇవ్వాల్సి ఉంటుందని వైద్యులు తెలిపారు. బిడ్డ ప్రాణాలు దక్కించుకోవాలంటూ 16 కోట్ల రూపాయలు సర్దుబాటు చేయలేక ఆ తల్లిదండ్రులు తల్లడిల్లిపోతున్నారు. ఈ క్రమంలోనే హిందూపురం పర్యటనలో ఉన్న బాలకృష్ణ ను కలిసి ఆ కుటుంబం బిడ్డ పరిస్థితిని వివరించారు. బిడ్డ చికిత్స వివరాలు తెలియజేసి సహాయాన్ని కోరుకుతున్నారు. తన వంతుగా సహాయం చేస్తూనే.. ప్రభుత్వ పరంగా కూడా ప్రయత్నం చేస్తానని ఎమ్మెల్యే బాలకృష్ణ హామీ ఇచ్చారు.ఇంత భారీ మొత్తంలో డబ్బును సమకూర్చుకునే పరిస్థితిలో ఆ కుటుంబం లేదు. కావున మానవతా దృక్పథంతో ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి తమవంతు సాయంగా ఆ చిన్నారి భవితకు బాటలు వేసేలా అడుగు వేయాలని నందమూరి బాలకృష్ణ విజ్ఞప్తి చేశారు. చిన్నారి వైద్య చికిత్స కోసం సాయం అందించాలని పూర్తి వివరాలను ఓ ప్రకటన ద్వారా వెల్లడించారు బాలకృష్ణ. కొన ఉపిరితో ఉన్న చిన్నారిని కాపాడుకుందామని బాలకృష్ణ పిలుపునిచ్చారు.



కడప జిల్లా ఖాజీపేట టౌన్ అగ్రహారం లో కీర్తన అనే విద్యార్థిని గొంతు కోసి చంపిన మరొక వ్యక్తి.. చికిత్స నిమిత్తం కడపకు తీసి వెళుండగా మార్గమధ్యంలోనే మృతి చెందింది. హత్య చేయడానికి కారకుడైన ఆంజనేయ కొట్టాలు గ్రామానికి చెందిన ఆవుల వెంకటేష్(19) డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. పోలీసులు అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నట్లు సమాచారం.

# ప్రేమోన్మాదిని కఠినంగా శిక్షిస్తాం

## - కడప జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత

**కడప (మనసులో మాట) ఏప్రిల్ 10 :** కడప జిల్లా ఖాజీపేటలో విద్యార్థిని బలిగొన్న ప్రేమోన్మాది ఘాతుకంపై జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి సవిత దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ఎంతో భవిష్యత్తు కలిగిన యువతి హత్యకు గురికావడం మనస్సును కలిచి వేస్తోందని ఆవేదన వ్యక్తంచేశారు. నిందితుడు ఎంతటివాడైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని, చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మహిళలు, బాలికలపై పట్ల ఉన్మాదిలా వ్యవహరిస్తే ఉక్కుపాదంతో అణిచివేస్తామన్నారు. ఈ మేరకు శుక్రవారం ఇన్చార్జి మంత్రి సవిత ఒక ప్రకటన విడుదల చేశారు. పెళ్లి చేసుకోవాలంటూ, యువతి ఇంటికి వెళ్లి గొంతు కోయడంపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. విచక్షణ మరిచి, ఎంతో భవిష్యత్తు కలిగిన యువతిని బలి కొనడం దారుణమన్నారు. నిందితుడు వెంకటేష్ క్షమించరాని నేరం చేశాడన్నారు. ప్రేమోన్మాదికి చట్టపరంగా కఠినంగా శిక్షిస్తామన్నారు. యువతి కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేసిన మంత్రి సవిత, అండగా ఉంటామన్నారు. భవిష్యత్తులో మరెవరూ మహిళలు, బాలికల వైపు కన్నెత్తు చూడకుండా ఉండేలా చట్టపరంగా నిందితుడిని శిక్షిస్తామన్నారు. మహిళల పట్ల సైకోల్లా ప్రవర్తిస్తే వారికి అదే చివరి రోజని హెచ్చరించారు. యువత బాధ్యతతో మెలుగుతూ, డ్రగ్స్ కు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. మగ బిడ్డల విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని, ఎప్పుడూ వారిపై ఓ కన్నేసి ఉంచాలని అన్నారు. నైతిక విలువలతో కూడిన జీవనం సాగించేలా చూడాలని మంత్రి సవిత సూచించారు.

# అయోధ్య యాత్ర విజయవంతం



పలమనేరు ఏప్రిల్ 10( మనసులో మాట) : హైదరాబాదులోని ఎమ్మెల్సీ నాగబాబు సమక్షంలో జనసేన పార్టీలో చేరిన డాక్టర్ ఆకుల గజేంద్ర ప్రసాద్ సందర్భంగా ఆయన కుటుంబ సమేతంగా కాశి త్రివేణి సంగమం అయోధ్య యాత్రలో విజయవంతంగా ముగించుకొని తిరిగి ఆయన స్వస్థలమైన పలమనేరుకు రావడం జరిగింది. కాశి త్రివేణి సంగమం అయోధ్య గుడిలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఈ యాత్ర విజయవంతంగా ముగిసిందని ఆయన తెలిపారు. ఇక నుండి తాను జనసేన పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తానని ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో తెలిపారు.

# తాళాలు వేసిన ఇళ్లల్లో దొంగతనాలకు పాల్పడ్డ నలుగురు అరెస్ట్



**పలమనేరు ఏప్రిల్ 10( మనసులో మాట):** తాళాలు వేసిన ఇళ్లలో దొంగతనాలకు పాల్పడ్డ నలుగురు వ్యక్తులను అరెస్టు చేసిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. పలమనేరు డి.ఎస్.పి దేగల ప్రభాకర్ వివరాలు ఎలా... తాళాలు వేసిన ఇల్లు మోటార్ సైకిళ్ళు పొట్టేళ్లు 12 లక్షల విలువగల 46 గ్రాముల బంగారు ఆభరణాలు 519 గ్రాముల వెండి వస్తువులు 12 పొట్టేళ్లు రెండు మోటార్ సైకిళ్ళు పంచలోహ నంది విగ్రహం వంటివి చోరీకి పాల్పడ్డారు. దొంగతనాలకు పాల్పడిన వారి వివరాలు.. రాజేంద్ర(57) విజయనగర్ చిన్న కోటే 5 క్రాస్ బంగారు పేట టౌన్ కోలార్ జిల్లా, మురుగ( 35) సంవత్సరాలు గోనుగురు చిత్తూరు జిల్లా, కన్నన్(51) సంవత్సరము గిడ్డే గౌడ నా హల్లి గ్రామం దొడ్డి కంబల్లి కేజిఎఫ్ తాలూకా కోలార్ జిల్లా కర్ణాటక రాష్ట్రం, రాజశేఖర్(29) కోట్ల గురు గ్రామం క్యాంపసముద్రం బందార్లపల్లి రామకుప్పం మండలం అను ఈ నలుగురు పలమనేరు నియోజకవర్గం లోని వీకోట మండలం చుట్టుప్రక్కల గ్రామాలలో గత కొన్ని రోజులుగా తాళాలు వేసిన ఇల్లు గుళ్ళు మోటార్ సైకిళ్ళు పొట్టేలు దొంగతనాలు జరుగుతున్నాయనే సమాచారంతో జిల్లా ఎస్పీ డి.ఎస్.పి ప్రభాకర్ ఉత్తర్వుల మేరకు వి కోట పోలీస్ స్టేషన్ సిఐ సోమశేఖర్ రెడ్డి వారి సిబ్బంది రెండు టీములుగా విభజించి సాంకేతిక నైపుణ్యం ఆధారంగా సిబ్బందితో కలిసి వీకోట మండలం నాయకనేరి చెక్ పోస్ట్ వద్దా వీకోట - పేర్నం బట్ రోడ్ లో వాహనాలు తనిఖీ చేస్తుండగా అంతలో వీకోట వైపు నుండి కేఏ05 ఎం ఎల్ 27 74 నెంబర్ గల టయోటా ఇతిహాస్ కారులో నలుగురు వ్యక్తులు పేర్నం బట్టు వైపుకు వస్తూ పోలీసులను చూసి వెనుకకు తప్పిపోవుటకు ప్రయత్నించగా ఆ వ్యక్తులను పట్టుకొని విచారించి కారులో చూడగా ఇందులో 46 గ్రాముల బంగారు ఆభరణాలు 519 గ్రాముల వెండి వస్తువులు పంచలోహ కవచం నంది విగ్రహమును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. రాజేంద్ర పై ఇది వరకే కర్ణాటక రాష్ట్రం విద్యాధర పుర కొడిగే హల్లి బసవేశ్వర నగర్ మడివాల సెంటర్ పిఎస్ ములభాగల్, పుత్తూరు పోలీస్ స్టేషన్ పరిధిలో తాళాలు వేసిన ఇళ్లను గుర్తించి ఆ ఇల్లుల్లో పొట్టేలు దొంగతనం చేసిన కేసులు ఉన్నాయి. అతనిపై వీకోట పలమనేరు పోలీస్ స్టేషన్లో కేసు నమోదయి ఉన్నది. మురుగ మోటార్ సైకిళ్ళు ఇల్లు గుళ్ళలో పొట్టేలు దొంగతనాలు చేసే



అలవాటు ఉన్నది. ఇతనపై ఇదివరకే కుప్పం రామకుప్పం ములభాగల్ రూరల్ కేసులు ఉన్నాయి. ఇతనిపై వీకోట అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఐదు కేసులు పలమనేరు పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు కేసులు ఉన్నాయి. కన్నన్ ఇల్లు గుళ్ళలో పొట్టేలు దొంగతనాలు చేసే అలవాటు ఉన్నది. ఇతన పై వీకోట అర్బన్ పోలీస్ స్టేషన్లో 3 కేసులు ఉన్నది. పలమనేరు పోలీస్ స్టేషన్లో ఒక కేసు నమోదు అయినది. రాజశేఖర్ ఇతనిపై వీకోట అర్బన్ పోలీస్ స్టేషన్ లో రెండు కేసులు నమోదయి ఉన్నాయి. కావున పై తెలిపిన నిందితులను అరెస్టు చేసి 12 లక్షల రూపాయలు విలువ గల 46 గ్రాముల బంగారు ఆభరణాలు 519 గ్రాముల వెండి వస్తువులు 12 పొట్టేళ్లు రెండు మోటార్ సైకిళ్ళు పంచలోహ కవచం విగ్రహం స్వాధీనం చేసుకుని ముద్దాయిలను రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరు పరచడమైనదని పోలీసులు తెలిపారు. ఇందులో ప్రతిభ కనబరిచిన క్రైమ్ సిబ్బందికి రివార్డు కొరకు చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ దూడే కు సిఫారసు చేయడమైనదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలమనేరు అర్బన్ సీఐ మోహన్ రెడ్డి, వీకోట సీఐ సోమశేఖర్ రెడ్డి, ఎస్సై షేక్షావల్లి, క్రైమ్ పార్టీ ఏఎస్ఐ శ్రీనివాసులు, పోలీస్ లు ఎల్లప్ప, శశి, వెంకటరమణ, సతీష్, అస్గర్,తదితరులు పాల్గొన్నారు.

# వి. కోటలో జననీరాజనం

## - ఎమ్మెల్యే అమరనాథ్ రెడ్డి పర్యటనకు బ్రహ్మరథం పట్టిన మహిళలు

## - ఎమ్మెల్యే సమక్షంలో వైకాపాను వీడి పలువురు టీడీపీలో చేరిక

**పలమనేరు ఏప్రిల్ 10 ( మనసులో మాట):** వి.కోట మండలంలో కొనసాగుతున్న "మన ఊరికి - మన ఎమ్మెల్యే" కార్యక్రమం మూడవ రోజు శుక్రవారం అత్యంత ఉత్సాహంగా విజయవంతంగా సాగింది. స్థానిక ఎమ్మెల్యే అమరనాథ్ రెడ్డి పర్యటించిన ప్రతి గ్రామంలోనూ ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. ముఖ్యంగా మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి, ఆయనకు మంగళ హారతులు ఇచ్చి, తిలకం దిద్ది తమ అభిమానాన్ని చాటుకున్నారు.



ఈ సందర్భంగా గ్రామాల్లో ప్రజలతో నేరుగా మమేకమైన ఎమ్మెల్యే, కూటమి ప్రభుత్వ ఆశయాలను వివరించారు. రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజలు పూర్తి సంతృప్తి వ్యక్తం చేయడం విశేషం. "ప్రజల ముంగిటకే పాలన అందించడమే మన కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మహిళల ఆదరాభిమానాలు, ప్రజల ముఖాల్లో కనిపిస్తున్న ఈ చిరునవ్వే మా అభివృద్ధికి నిదర్శనమని ఆనందం వ్యక్తం చేశారు. ప్రతి కుటుంబానికి సంక్షేమాన్ని చేరవేయడంతో పాటు అన్ని గ్రామాల అభివృద్దే తమ ధ్యేయమని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన ప్రజా సమస్యలను స్వయంగా తెలుసుకుంటూ తక్షణ పరిష్కార దిశగా అడుగులు వేస్తు, ఇప్పటిదాకా నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాలను ప్రజలకు పంపిణి చేస్తూ పర్యటన సాగించారు. 3వ రోజు పర్యటనలో ఎమ్మెల్యే చేతుల మీదుగా పలు ప్రారంభోత్సవాలు వి.కోట మండలంలో ఎమ్మెల్యే చేపట్టిన కుంబార్లపల్లి, బైరుపల్లి పంచాయతీల పరిధిలోని గ్రామాలలో మూడవ రోజు పర్యటన జనసంద్రమైంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. కుంబార్లపల్లి పంచాయతీ పరిధిలోని అనంతపురంలో రూ. 8 లక్షలతో నిర్మించిన సీసి రోడ్డును, గెస్తిం పల్లెలో రూ. 18 లక్షలతోనూ, కుంబార్లపల్లిలో రూ. 6లక్షలతో నిర్మించిన రోడ్లను ఆయన ప్రారంభించారు. అదేవిధంగా బైరుపల్లి పంచాయతీ పరిధిలోని వీ.కోట నుంచి బైరుపల్లి వయా యాదకుంట, పెదరాం పల్లి వరకు రూ. 2.11 కోట్లతో నిర్మించిన బీటి రోడ్డును, బైరుపల్లిలో రూ.10 లక్షలతో ఏర్పాటు చేసిన సీసి రోడ్డులను ఆయన ప్రారంభించారు. ఇక రైతులకు విద్యుత్ అంతరాయం కలగకుండా ఉండేందుకు పాపేపల్లి మిట్ట సబ్ స్టేషన్ నందు ఏర్పాటు చేసిన బ్రేకర్ ను ఆయన ప్రారంభించారు.

ఎమ్మెల్యే సమక్షంలో పలువురు పార్టీలో చేరికపలమనేరు



ఎమ్మెల్యే అమర్నాథ రెడ్డి

సమక్షంలో పలువురు వైకాపాని వీడి శుక్రవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. కుంభార్ల పల్లె, బాలేంద్ర పల్లిలకు చెందిన బీ.వెంకటరమణ, సురేష్ (వాలంటీర్), శ్రీనివాసులు, వేణుగోపాల్, ఎం.మహమ్మద్ రఫీ, ముబారక్ పీర్ భాషా, గుల్షీర్, ఎల్. మహమ్మద్ రఫీ, తయుబ్,అస్లాం,సురేష్, శివప్ప, పిఆర్ సుబ్రహ్మణ్యం, భాను ప్రకాష్ తదితరులు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాన్ని వేసి సాధరంగా ఆహ్వానించారు. ఈ పర్యటన కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్, బాలాజీ కో-ఆపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్వి బాలాజీ టీడీపీ నాయకులు రామచంద్ర నాయుడు, రాంబాబు, రంగనాథ్, ఏ, నారాయణ స్వామి, రాంబాబు, ధీరజ్, శభారీష్ మరియు ఏఆర్ నాగరాజు, జీకే కుమార్,గిరిబాబు, నాగరాజు, దేవరాజు, రాధాకృష్ణ, మణి,సురేష్,రాజ్ కుమార్, విశ్వనాథ్, రమేష్ బాబు, అక్బర్, చాంద్ భాషా,బైరుపల్లి పంచాయతీ నాయకులు సుబ్రహ్మణ్యం, తిప్పచారి లతో పాటు బీజేపీ నాయకులు విజయ్ తదితరులు పాల్గొన్నారు.



### జలధారతో సంగాల చెరువుకు

# నీరందేలా చేద్దాం..

### - పరిటాల శ్రీరామ్

**ధర్మవరం ఏప్రిల్ 10 (మనసులో మాట)..** జల ధారతో సంఘాల చెరువుకు నీళ్లు అందేలా చేస్తామని పరిటాల శ్రీరామ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు చిత్రావతి నాలాను వారు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ నాలాలో పూడికతీత పనులు చేపట్టే విధంగా ప్రతిపాదన చేస్తామని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనలతో ఇలాంటి మేలు జరుగుతాయని వారు స్పష్టం చేశారు. జలధార కార్యక్రమం ద్వారా ఈ సారి సంగాల చెరువుకు ఖచ్చితంగా నీరందించేలా చూస్తామని తెలిపారు. పరిజలధార-నీటి భద్రత-సాగునీటి సంఘాల బాధ్యత కార్యక్రమంలో భాగంగా నాలాలో ఉన్న పూడిక, జమ్ముచెట్లను పరిశీలించారు. వీటి తొలగింపుకు ఎంత మేర నిధులు అవసరం, ఎలా చేయాలన్నది? ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు, రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులంతా సమిష్టిగా పాల్గొనాలని శ్రీరామ్ పిలుపునిచ్చారు. ఈ నాలా కింద 206 ఎకరాల ఆయకట్టు ఉండగా..1000 మీటర్ల వద్ద తిప్పేపల్లి చెరువు మరువ నీరు కలుస్తుందన్నారు. దీని ద్వారా సంగాల చెరువుకు నీరందించే అవకాశం ఉందన్నారు. సంగాల చెరువు కింద 96.50 ఎకరముల ఆయకట్టు ఉందన్నారు. జమ్ము, కంప చెట్లు, పూడికతో నిండి పోవటం వలన నాలా ద్వారా నీరు సంగాల వరకు పూర్తి స్థాయిలో వెల్లటం లేదన్నారు. జలధార కార్యక్రమం ద్వారా ఈకాలువలో జమ్ము, కంపచెట్లు మరియు పూడిక ను తొలగించవచ్చన్నారు. ఇందుకోసం ఒక యాక్షన్ ప్లాన్ చేసుకుంటే వచ్చే వర్షాకాలంలో చెరువుకు కచ్చితంగా నీరు అందుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వినూత్నంగా ఆలోచించి.. ఇలాంటి కార్యక్రమాలు చేపట్టారన్నారు. వీటి ద్వారా అనేక ప్రాంతాలకు నీరు అందుతుందన్నారు. చిన్న చిన్న పనుల ద్వారా నీటి ప్రవాహాలకు అడ్డంకులు లేకుండా చేస్తే.. సగం వరకు నీటి సమస్య తీరే అవకాశం ఉందన్నారు. అయితే ఇందులో సాగునీటి సంఘాలతో పాటు రైతులు, ప్రజలు కూడా భాగస్వామ్యం కావాలని శ్రీరామ్ పిలుపునిచ్చారు.

## వేసవి తీవ్రత దృష్ట్యా ప్రజలకు కీలక సూచనలు

### - డాక్టర్ అశోక్ కుమార్



**ఆత్మకూరు ఏప్రిల్ 10 (మనసులో మాట) :** సంగం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ అశోక్ కుమార్ వేసవి తీవ్రత దృష్ట్యా ప్రజలకు కీలక సూచనలు చేశారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు పాటించాలని ఆయన మీడియాతో మాట్లాడారు. అత్యవసర పరిస్థితులు తప్ప బయటకు రావద్దని, ముఖ్యంగా ఉదయం 11 గంటల లోపు అవసరమైన పనులు పూర్తి చేసుకోవాలని సూచించారు. అలాగే సాయంత్రం 5 గంటల తర్వాత మాత్రమే బయట పనులు చేసుకోవడం మంచిదని తెలిపారు.వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణీలు వేసవి తీవ్రతకు ఎక్కువగా ప్రభావితమయ్యే అవకాశం ఉన్నందున ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. శరీరానికి తగినంత ద్రవాలు తీసుకోవడం, నేరుగా ఎండలో ఎక్కువసేపు ఉండకపోవడం అవసరమన్నారు.గ్రామాలలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారని, ఎలాంటి అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని డాక్టర్ అశోక్ కుమార్ సూచించారు.

### మంత్రి సత్య కుమార్ యాదవ్ నాయకత్వంలో

# ఉచిత కంటి సేవలకు భారీ స్పందన

### - మూడవ రోజు కూడా విశేష స్పందన మధ్య కొనసాగిన ఉచిత కంటి పరీక్ష శిబిరం



**ధర్మవరం ఏప్రిల్ 10 (మనసులో మాట)** .. పట్టణంలోని పోతుకుంట వద్ద గల ప్రభుత్వ ఆసుపత్రిలో మూడవరోజు కూడా ప్రజల నుంచి విశేష స్పందనత మధ్య ఉచిత కంటి పరీక్ష శిబిరం జరిగిందని మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా వారు అక్కడకు చేరుకొని రోగులను ఆప్యాయతతో మాట్లాడి వారి ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఓపికగా కంటి పరీక్షలు నిర్వహించుకొని ఆరోగ్యం కాపాడుకోవాలని తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మూడవరోజు 211 మంది కంటి పరీక్షలకు రోగులు రాగా, 73 మంది ఉచిత కంటి ఆపరేషన్లకు ఎంపిక కావడం జరిగిందని తెలిపారు.

మంత్రి ప్రత్యేక చొరవతో, సంస్కృతి సేవా సమితి సహకారంతో, ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన శంకర నేత్రాలయ ఆధ్వర్యంలో మొబైల్ ఐ సర్జికల్ యూనిట్ ద్వారా నిర్వహించామన్నారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రజల ఆరోగ్యంపై చూపుతున్న అంకితభావం వల్లే ఇలాంటి ఆధునిక వైద్య సేవలు స్థానికంగా అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, నిపుణుల పర్యవేక్షణలో కంటి పరీక్షలు , చికిత్సలు అందించడం ఈ కార్యక్రమం ప్రత్యేకతగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఈ ఎంపికైన రోగులకు ఏప్రిల్ 12 నుండి 16 వరకు పూర్తిగా ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా వివిధ రకాల దృష్టి లోపాలతో బాధపడుతున్న 22 మందిని మెరుగైన వైద్యం కోసం చెన్నైలోని బేస్ హాస్పిటల్‌కు రిఫర్ చేసినట్లు తెలిపారు. ఈ శిబిరం కొనసాగుతున్న రోజులలో ప్రజల నుంచి పెరుగుతున్న స్పందనను గమనించవచ్చని, ముఖ్యంగా వృద్ధులు మరియు పేద వర్గాలకు ఇది ఎంతో ఉపయోగకరంగా మారిందని హరీష్ బాబు పేర్కొన్నారు. కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎం.ఈ.ఎస్.యు భాను ప్రకాష్ రెడ్డి, శంకర నేత్రాలయ ఆసుపత్రి సిబ్బంది, ఆశా వర్కర్లు ఏఎన్ఎంలు, జిల్లా ప్రధానకార్యదర్శి సాకే ఓబులేష్, బత్తలపల్లి బిజెపి మండల అధ్యక్షులు భాస్కర్, బిజెపి నాయకులు అశ్వర్ధనారాయణ, బీజేవైఎం నరేష్, పులకుంట్ల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# మానవ సేవ చేయుటలో దైవ సేవ ఇమ్మడి ఉంది

### - రజిని ట్రస్ట్, రక్త బంధం ట్రస్ట్ కన్నా వెంకటేష్, కేతా లోకేష్

**ధర్మవరం ఏప్రిల్ 10 (మనసులో మాట)..** మానవసేవ చేయుటలో దైవ సేవ ఇమ్మడి ఉన్నదని రజనీ ట్రస్ట్, రక్త బంధం ట్రస్ట్ కన్నా వెంకటేష్, కేతా లోకేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 130 మందికి అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ అన్న దాన సేవా కార్యక్రమం 311 వసారి నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. నేటి ఈ కార్యక్రమం శ్రీ మహాలక్ష్మీదేవి అమ్మవారు, విష్ణు ప్రియ, సుప్రీత వారి తల్లిదండ్రులు రాఘవేంద్ర, అమలవారి పేరు మీదున నిర్వహించడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ ఆ తిపేంద్ర నాయక్ మాట్లాడుతూ రక్త బంధం, రజిని ట్రస్ట్ చేస్తున్న ఈ సేవలు ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు సహాయకులకు ఒక వరంలాగా మారిందని తెలుపుతూ ఆసుపత్రి తరపున వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.



## వసంత సుగంధాలలో విరాజిల్లే శ్రీ పద్మావతి అమ్మవారి వసంతోత్సవాలు



తిరుచానూరు శ్రీ పద్మావతి ఆలయంలో ఈ నేల 30 నుండి మే 02 వరకు తిరుచానూరులో వైభవంగా నిర్వహించను న్నారు. ఇందులో భాగంగా ఏప్రిల్ 28న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో వార్షిక వసంతోత్సవాలు ఏప్రిల్ 30 నుండి మే 02వ తేదీ వరకు భక్తి, వైభవాలతో ఘనంగా నిర్వహించనున్నారు. ఉత్సవాలకు ముందు ఏప్రిల్ 29న సాయంత్రం 6 గంటలకు అంకురార్పణ కార్యక్రమం జరగనుంది. భక్తులు ఒక్కొక్కరు రూ.150/- చెల్లించి వసంతోత్సవ సేవలో పాల్గొని అమ్మవారి అనుగ్రహాన్ని పొందవచ్చు ఉత్సవాల్లో భాగంగా మే 1వ తేదీ ఉదయం 9.30 గంటలకు స్వర్ణ రథోత్సవం కన్నులపండువగా జరుగనుంది. మూడు రోజుల పాటు మధ్యాహ్నం 2.30 నుండి సాయంత్రం 4.30 గంటల వరకు శు క్రవారపు తోటలో అమ్మవారి ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం నిర్వహించబడుతుంది. రాత్రి 7.30 నుండి 8.30 గంటల వరకు ఆలయ నాలుగు మాడ వీధుల్లో అమ్మవారు విహరించి భక్తులకు దర్శనమిస్తూ కటాక్షిస్తారు ఏప్రిల్ 28న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

వసంతోత్సవాలను పురస్కరించుకుని ఏప్రిల్ 28వ తేదీన ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం విశేషంగా నిర్వహించనున్నారు. ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి, ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు ఆలయ శుద్ధి కార్యక్రమం చేపడతారు. ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజా సామగ్రి మొదలైనవన్నీ పవిత్రజలంతో శుద్ధి చేయబడతాయి

నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ వంటి సుగంధ ద్రవ్యాలతో కలిపిన పవిత్ర జలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేస్తారు. అనంతరం ఉదయం 9 గంటల నుండి భక్తులకు దర్శనానికి అనుమతి ఇస్తారు ఈ ఉత్సవాల నిర్వహణ కారణంగా ఏప్రిల్ 28 మరియు ఏప్రిల్ 30 నుండి మే 02వ తేదీ వరకు కళ్యాణోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ పద్మావతి అమ్మవారి కటాక్షాన్ని పొందాలని టీటీడీ కోరుతోంది.



## వెంకటగిరిని 25 నుంచి

# 36 వార్డులు గా పెంపు

**- ఎమ్మెల్యే**

### విభజన ముసాయిదా ప్రక్రియ 26 ముగింపు

**వెంకటగిరి (మనస్సులో మాట) ఏప్రిల్ 10:** వెంకటగిరి మున్సిపాలిటీ పరిధిలో జరగనున్న వార్డుల పునర్విభజన మరియు రాబోయే మున్సిపల్ ఎన్నికలపై స్థానిక శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ సీవీఏపీ కార్యాలయంలో పార్టీ నాయకులతో కీలకసమీక్షాసమావేశంనిర్వహించారు.పట్టణ జనాభా మరియు భౌగోళికపరిస్థితులదృష్ట్యావార్డులసంఖ్యనుప్రస్తుతమున్న25నుంచి36కుపెంచుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించారు.వార్డుల విభజన ముసాయిదా ప్రక్రియను ఈ నెల 26వ తేదీ నాటికి పూర్తి చేసి, 27వ తేదీ నుంచి వచ్చే నెల 3వ తేదీ వరకు ప్రజల నుంచి అభ్యంతరాలు, సలహాలు స్వీకరిస్తామని తెలిపారు. 4వ తేదీ నుంచి13వతేదీ వరకు ఆయాఅభ్యంతరాలను క్షుణ్ణంగాపరిశీలించి, తుది నివేదికను జిల్లా కలెక్టర్ పంపుతామని మున్సిపల్ అధికారులు వివరించారు. సగటున ప్రతి వార్డుకు 1434 జనాభా, సుమారు 1420 మంది ఓటర్లు ఉండేలాప్రణాళిక రూపొందిస్తున్నారు. డబుల్ ఎంట్రీఓట్లను నివారించడానికి పకడ్బందీగా యాప్ ద్వారాపరిశీలన జరుపుతామని అధికారులు ఎమ్మెల్యే వివరించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యేకురుగొండ్లరామకృష్ణమాట్లాడుతూపార్టీనాయకులు,కార్యకర్తలుఒకరికొకరుసమన్వయంతో,కలుపుగోలుగాపనిచేసిరాబోయేఎన్నికల్లో మొత్తం 36 వార్డులనుకైవసం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అభ్యర్థులఎంపికవిషయంలోకమిటీలద్వారాపారదర్శకంగా మెజారిటీ నాయకులు, కార్యకర్తల అభిప్రాయం మేరకే టికెట్లుకేటాయిస్తామని స్పష్టంచేశారు. ఇప్పటికేనియోజకవర్గంలో ప్రభుత్వసహకారంతో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం ముమ్మరంగా సాగుతోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు, పెన్షన్లు అందుతున్నాయని గుర్తుచేశారు. ఒకే ఇంట్లో ఇద్దరికి పెన్షన్లు వస్తున్న వారు, వికలాంగుల పెన్షన్లు పొందుతున్న వారు సంతోషంగా ఉన్నారని తెలిపారు. నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించి ప్రజల మన్ననలు పొందాలనిసూచించారు. ఈసమావేశంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉద్యోగాలు కల్పించాలని ధర్నా



**దాచేపల్లి, ఏప్రిల్ 10, (మనసులో మాట )..** తమకు ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ పెతగార్లపాడు శ్రీ సిమెంట్ ఫ్యాక్టరీ వద్ద శుక్రవారం ధర్నా నిర్వహించారు. గ్రామాల్లో పొలాలు సేకరించి సమయంలో స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పిన పరిశ్రమ దారులు ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వటం లేదని వారు ఆరోపించారు. లారీలు లారీలు వెళ్లకుండా అడ్డంగా రోడ్డుపై గ్రావెల్ పోసి నిరసన వ్యక్తం చేశారు. పొలాలు కోల్పోయి వ్యవసాయం లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. పొలాలు తీసుకున్న యాజమాన్యం వారికి ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

# ప్రజా దర్బార్ లో రోడ్లు, స్మశాన వాటికలు, నీటి సమస్యలపై విజ్ఞప్తులు



**ధర్మవరం ఏప్రిల్ 10 (మనసులో మాట)** .. గ్రామాల్లో సమస్యలపై టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సమస్యలపై వచ్చిన విద్యార్థులను వారి స్వీకరించారు. ధర్మవరం టీడీపీ కార్యాలయంలో ఆయన ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ గ్రామాలు, ధర్మవరం పట్టణానికి చెందిన ప్రజలు తరలివచ్చి తమ సమస్యలు తెలియజేశారు. ఇందులో ప్రధానంగా ధర్మవరం మండలం మల్కాపురం గ్రామంలో నీటి సమస్యపై గ్రామస్థులు వినతి పత్రం అందజేశారు. గ్రామంలో నీటి సమస్య తీవ్రంగా ఉందని.. ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మించాలని కోరారు. మల్కాపురం గ్రామంలో స్మశాన వాటిక, పంచాయతీ కార్యాలయం నిర్మాణంతో పాటు తాగునీటి సమస్య పరిష్కరించాలని కోరారు. ప్రస్తుతం ఉన్న నీటి ట్యాంక్ డ్యామేజ్ అయిందని ఆ స్థానంలో కొత్తది నిర్మించాలని.. ఒక బోర్ వేయించాలన్నారు. వీధి లైట్లు, సీసీ రోడ్లు వేయాలని విజ్ఞప్తి చేశారు. బడన్నపల్లి గ్రామంలో స్మశానవాటిక నిర్మించాలని గ్రామస్థులు అభ్యర్థించారు. వీధిలైట్లు లేక రాత్రి వేళ్లలో విష పురుగులు ప్రజల్ని కరిచే పరిస్థితి వస్తోందన్నారు. పోతుకుంటలో స్మశాన వాటిక మూడున్నర ఎకరాల్లో ఉన్నప్పటికీ అక్కడ ముళ్ల పొదలతో నిండిపోయి ఉందన్నారు. దీనిని శుభ్రం చేయించి కంచె వేయించాలన్నారు. అలాగే కమ్యూనిటీ భవనం నిర్మాణంతో పాటు సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించాలన్నారు. విద్యుత్ సరఫరా విషయంలో కూడా సమస్యలు ఉన్నాయన్నారు. ఇటు ధర్మవరం పట్టణంతో పాటు వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు వృద్ధాప్య, వికలాంగ పింఛన్లు కావాలంటూ వినతి పత్రాలు అందజేశారు. ఇటు చేనేత కార్మికులు కూడా తమకు పింఛన్ వచ్చేలా చూడాలని కోరారు. దీనిపై శ్రీరామ్ స్పందిస్తూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఎంపీడీఓతో పాటు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఆ సమస్యలు పరిష్కారమయ్యేలా చొరవ తీసుకుంటామని హామీ ఇచ్చారు. మరోవైపు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ త్వరలోనే కొత్త పింఛన్లు అందిస్తామన్నారు. చేనేతల పింఛన్లకు సంబంధించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అవి కూడా వచ్చేలా చూస్తామన్నారు. దీనిపై ఎవరూ ఆందోళన చెందవద్దని శ్రీరామ్ అన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన శ్రీరామ్; ధర్మవరం మండలానికి చెందిన ముగ్గురికి పరిటాల శ్రీరామ్ సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. నడిమిగట్టుపల్లికి చెందిన వి.రాహుల్ నాయక్ కి రూ.25.58వేలు, కుణుతూరుకి చెందిన శ్రీజ రెడ్డికి రూ.25.79వేలు, పోతుకుంటకి చెందిన అల్లం వాణికి రూ.30,51వేలు మొత్తం రూ.81.88లక్షల చెక్కులు అందజేశారు. ధర్మవరం టీడీపీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈసందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ అనారోగ్య కారణాలతో ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్సలు పొంది ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారిని సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకుంటున్నట్టు తెలిపారు. ఇప్పటికే ఎన్టీఆర్ వైద్య సేవల ద్వారా అన్ని ఆసుపత్రుల్లో ఆపరేషన్లు జరుగుతున్నాయన్నారు. దీనిపై ఎలాంటి అపోహలు అవసరం లేదని వారు తెలిపారు.

# స్పీడ్ బ్రేకర్ వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి..

### - అధికారులు స్పందించి తొలగించండి.. వాహనదారులు ఆవేదన



**ధర్మవరం ఏప్రిల్ 10 (మనసులో మాట)** .. పట్టణంలోని కోర్ట్ రోడ్డు వద్ద చాలా ఎత్తుగా స్పీడ్ బ్రేకర్ కొన్ని రోజుల కిందట ఆర్ అండ్ బి విభాగపు అధికారులు వేయడం వలన ఎన్నో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని వాహనదారులు తెలుపుతున్నారు. కనీసం స్పీడ్ బ్రేకర్ కు తెల్లటి ఛాయతో కూడిన రంగు కూడా వేయకపోవడం వల్ల పగలు, రాత్రి అనే తేడా లేకుండా ప్రమాదాలు చోటు చేసుకోవడం, వృద్ధులకు తీవ్ర గాయాలు అవుతున్నాయని తెలుపుతున్నారు. శుక్రవారం మధ్యాహ్నం ఈ స్పీడ్ బ్రేకర్ ను ఎత్తుగా ఉండటం గమనించకపోవడం వల్ల ఇద్దరు ప్రమాదానికి గురయ్యారు. స్థానికులు గమనించి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇక రాత్రి సమయాలలో కూడా నాలుగు చక్రాల వాహనాలు కూడా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బి విభాగపు అధికారులు స్పీడ్ బ్రేకర్ ఎత్తును తగ్గించాలని, లేదా తొలగించాలని వాహనదారులు, పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## శ్రీరాముల వారి ఆలయంలో

# ప్రత్యేక పూజలు, అన్నదానంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**వెంకటగిరి మనస్సులో మాట ఏప్రిల్ 10:** వెంకటగిరి పట్టణములోని పాతబస్టాండ్ నందు శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా శ్రీరాముల స్వామి వారి ఆలయంలో భక్తిశ్రద్ధలతో వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని స్వామివారిని దర్శించుకుని ప్రార్థించారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకి తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనాలుపలికారు. పూజాకార్యక్రమాల అనంతరం, స్థానికంగా ఏర్పాటు చేసిన భారీ అన్నదాన కార్యక్రమంలో కురుగొండ్లరామకృష్ణపాల్గొన్నారు. భక్తులకు, పేదలకు మరియు స్థానిక ప్రజలకు ఆయనస్వయంగావడ్డించారు. పేదలకు అన్నదానం చేయడం ఎంతో పుణ్యకార్యమని, ఇలాంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం తనకు ఎంతో సంతృప్తినిస్తుందని ఆయన ఈసందర్భంగాతెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.






### కారుణ్య నియామకంలో

## విధుల కేటాయింపు

### - నగర కమిషనర్ వై.ఓ.నందన్

**నెల్లూరు, మనస్సులో మాట ఏప్రిల్ 10:** నెల్లూరు నగర పాలక సంస్థ పబ్లిక్ హెల్త్ వర్కర్ లుగా విధులను నిర్వహిస్తూ మరణించిన టి.నరసింహులు, టి.చెంచయ్య, బి.వెంకట రమణయ్య ల కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించే దిశగా కారుణ్య నియామకం ద్వారా వారి వారసులు టి.రవికుమార్, టి.విజయమ్మ, బి.శ్రీనివాసులు లకు పబ్లిక్ హెల్త్ వర్కర్ లుగా విధులను కేటాయిస్తూ కమిషనర్ వై.ఓ నందన్ ఉత్తర్వులను జారీ చేశారు. కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో శుక్రవారం కారుణ్య నియామకం పత్రాలను వారు కమిషనర్ నుంచి అందుకున్నారు. విధుల నిర్వహణలో క్రమశిక్షణ ప్రదర్శిస్తూ, బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని కమిషనర్ వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ దినేష్, సూపరింటెండెంట్ సులోచన, గుమస్తా అశ్వని లు పాల్గొన్నారు.?

### రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ పేషెంట్ కి వైద్యఖర్చుల నిమిత్తం డాక్టర్ చల్లా

## రూ. 10 వేలు ఆర్థిక సాయం



**ఆలమూరు, మనస్సులో మాట ఏప్రిల్ 10 :** రావులపాలెం మండలం కేతరాజుపల్లి గ్రామానికి చెందిన పమ్మి శ్రీనివాసరావు, వరలక్ష్మి దంపతుల కుమారుడు కిషోర్ రోడ్డు ప్రమాదంలో గాయపడి రాజమండ్రి సాయి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. రెక్కాడితే గాని డొక్కాడని ఆ పేద కుటుంబం పరిస్థితి తెలుసుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐక్య కాపునాడు ట్రెజరర్,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు,ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు పేషెంట్ వైద్యఖర్చుల నిమిత్తం రూ. 10 వేలు ఆర్థిక సాయాన్ని ఆలమూరులోని చల్లా స్వగృహంలో శుక్రవారం ఆ గ్రామ తాజా మాజీ సర్పంచ్ అంబటి సుబ్బలక్ష్మి ద్వారా పేషెంట్ తల్లిదండ్రులకు అందజేయడం జరిగింది.వైద్యఖర్చులకు ఆర్థిక సాయం చేసిన డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు ను పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో రోటె ప్రసాద్,పమ్మి రామకృష్ణ,అంబటి శ్రీనివాసరావు,పమ్మి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా ద్విచక్ర వాహనాలపై స్పెషల్ డ్రైవ్





**గుంటూరు, మనస్సులో మాట ఏప్రిల్ 10:**పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో డ్రైవింగ్ చేస్తూ పట్టుబడిన మైనర్స్ యొక్క తల్లిదండ్రులకు డ్రైవింగ్ రూల్స్ పై అవగాహన కల్పించిన ఎస్పీ. జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైన్ నిర్వహించాం... ఈ డ్రైవ్ లో 600 పైగా ద్విచక్ర వాహనాలు తనిఖీ చేశాం... తనిఖీలలో భాగంగా 326 ద్విచక్ర వాహనాలకు 4,00000/- రూపాయిలు చలానా విధించాం... మైనర్ డ్రైవింగ్, మోడిఫైడ్ సైలెన్సర్ మరియు ట్రిబుల్ రైడింగ్ సరైన ధృవీకరణ పత్రాలు లేని 206 వాహనాలను సీజ్ చేశాం... స్పెషల్ డ్రైవ్ లో ఎక్కువుగా మైనర్స్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడ్డారు... మైనర్స్ డ్రైవ్ చెయ్యడం మూలంగా ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నాయి. ప్రతి ఏడాది జిల్లా వ్యాప్తంగా 200 కు పైగా ద్విచక్ర వాహనాల ప్రమాదాల కారంగా మృత్యువాత పడుతున్నారు. తల్లి దండ్రులు ఎవరు కూడా 18 ఏళ్ళు పూర్తి కాని వారికి ద్విచక్ర వాహనాలు ఇవ్వకూడదు. ద్విచక్ర వాహనాలు నడిపే అందరూ హెల్మెట్ తప్పని సరిగా ధరించాలి...

# బారా షాహిద్ దర్గా ముఖద్వార ప్రారంభోత్సవం



**నెల్లూరు, మనస్సులో మాట ఏప్రిల్ 10:** సర్వమత సమ్మేళనానికి ప్రతీకగా ...నెల్లూరు రొట్టెల పండుగకు ప్రసిద్ధిగాంచిన నెల్లూరు బారా షాహిద్ దర్గా ముఖద్వారాలు సర్వాంగ సుందరంగా రూపు దిద్దుకున్నాయి.. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలో 2 కోట్ల 30 లక్షల రూపాయలతో నిర్మించిన బారాషహీద్ దర్గా ముఖద్వారాలను ప్రారంభించారు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మరియు రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , యువనేత నారా లోకేష్ , మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ, పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ సహకారంతో బారాషహీద్ దర్గాను మరింతగా అభివృద్ధి చేస్తాం అని చెప్పారు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. భవిష్యత్తులో బారా షాహిద్ దర్గా అభివృద్ధికి స్థానిక శాసనసభ్యుడిగా శక్తివంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. 2014లో విపక్ష పార్టీ శాసనసభ్యుడిగా వేరే పార్టీలో ఉన్నా అభివృద్ధి విషయంలో... కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఎక్కడా రాజీ పడలేదని చెప్పారు రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్. కులాలకు మతాలకు అతీతంగా బారా షాహిద్ దర్గాలో రొట్టెల పండుగ జరుగుతుందని చెప్పారు అబ్దుల్ అజీజ్.

గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో బారా షాహీద్ దర్గా అభివృద్ధికి నిధులు ఇచ్చేందుకు గత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి మనస్సు రాలేదని చెప్పారు అబ్దుల్ అజీజ్. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సయ్యద్ తహసీన్, ముస్లిం నాయకులు మరియు ముస్లిం మతపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కొండవీడు కోటలో ప్రేమజంట ఆత్మహత్య

**పల్నాడు, ఏప్రిల్ 10,(మనసులో మాట):**ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృత్యువాత. పెళ్లి నిరాకరణే కారణం. యడ్లపాడు మండలం కొండవీడు కోట పరిధిలో అత్యంత విషాదకర ఘటన. ప్రేమించిన యువతికి వేరే వ్యక్తితో వివాహం జరగడం, విడిపోయి ఉండలేమన్న బాధతో ఇద్దరు ప్రేమికులు పురుగుమందు తాగి ప్రాణాలు తీసుకున్నప్రేమజంట.

పోలీసులు అందించిన వివరాల ప్రకారం..

గుంటూరు స్వర్ణభారత్ నగర్‌కు చెందిన రసిక మనికంఠ రాజు (20), అంకమ్మ నగర్‌కు చెందిన ఓ యువతి ప్రేమలో పడిన జంట . గత రెండేళ్లుగా వివాహానికి పెద్దలు అంగీకరించకపోవడంతో, యువతికి ఇటీవల మరో వ్యక్తితో పెళ్లి. వివాహం తర్వాత మనస్తాపానికి గురై భర్తతో ఉండలేనని చెప్పి గుంటూరుకు తిరిగి వచ్చేసిన యువతి

ఈ నెల 7వ తేదీన కొండవీడు కోటకు వెళ్లిన మనికంఠ రాజు, సదరు యువతి .

అక్కడ వారు 'స్పైకర్' అనే పురుగుమందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన జంట. గమనించిన స్థానికులు 108 అంబులెన్స్ ద్వారా వారిని గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు. చికిత్స పొందుతూ మనికంఠ రాజు 8వ తేదీ సాయంత్రం మృతి. పరిస్థితి విషమించి 9వ తేదీన మరణించిన యువతి. కొండవీడు కోట వంటి పర్యాటక ప్రాంతంలో జరిగిన ఈ సంఘటన స్థానికంగా తీవ్ర కలకలం. మృతుల ఇద్దరి తల్లులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ టి శివరామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు. రాజు మృతదేహానికి గురువారం పోస్టు మార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగింత. యువతి మృతదేహానికి శుక్రవారం పోస్టు మార్టం నిర్వహించనున్నట్లు తెలిపిన ఎస్ఐ.

# నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు సీజ్ చేసిన ఎన్ఫోర్స్‌మెంట్, రవాణాశాఖ అధికారులు

**ఆత్మకూరు, ఏప్రిల్ 10,(మనసులో మాట):** ఏఎస్ పేట సమీపంలో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులపై ఎన్ఫోర్స్మెంట్,రవాణా శాఖ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న వేమూరు కావేరి ట్రావెల్స్ బస్సును ఆత్మకూరు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎం.రాములు మరియు ఎన్ఫోర్స్‌మెంట్ అధికారుల బృందం తనిఖీ నిర్వహించి సీజ్ చేశారు..హైదరాబాదు నుండి ఏఎస్ పేటకు వస్తుండగా బస్సులో రికార్డులను పరిశీలించగా నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్నట్టు గుర్తించి సీజ్ చేసి బస్సును ఏఎస్ పేట పోలీస్ స్టేషన్లో అప్పగించారు.



మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
తెలంగాణ
హైదరాబాద్ | రంగారెడ్డి | మహబూబ్ నగర్ | మెదక్ | నల్గొండ
నిజామాబాద్ | ఆదిలాబాద్ | కరీంనగర్ | వరంగల్ | ఖమ్మం
శనివారం 11 ఏప్రిల్ 2026


# ఉద్వేగభరితంగా ఎర్రవెల్లి భేటీ



## తీరం చేరిన రాజకీయ తుఫాన్

కేసీఆర్, కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ గూటికి జీవన్ రెడ్డి

## నన్ను దేవుడే మీ దగ్గరకు

పంపాడంటూ ఉద్వేగానికి గురైన జీవన్ రెడ్డి

- ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్న గులాబీ బాస్
- భావోద్వేగాల మధ్య ఇష్టాగోష్టి.. విందుతో ఆతిథ్యం
- తెలంగాణ కోసమే మళ్లీ మీ చెంతకన్న మాజీ మంత్రి
- ఘన స్వాగతం పలికిన కేటీఆర్

రాష్ట్ర రాజకీయాల్లో అత్యంత కీలక పరిణామం చోటుచేసుకుంది. జగిత్యాల సీనియర్ నేత, మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి ఎట్టకేలకు గులాబీ గూటికి చేరారు. ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో ఆయన భేటీ ఆద్యంతం భావోద్వేగాల మధ్య సాగింది. 'అన్నా.. రాష్ట్రానికి నష్టం జరుగుతున్న ఈ వేళ నన్ను ఆ దేవుడే మీ దగ్గరకు పంపిండు' అంటూ జీవన్ రెడ్డి తీవ్ర ఉద్వేగానికి లోనుకాగా.. కేసీఆర్ ఆయనను ఆప్యాయంగా గుండెలకు హత్తుకున్నారు. రెండేళ్లుగా నియోజకవర్గంలో రగులుతున్న రాజకీయ సందిగ్ధతకు ముగింపు పలుకుతూ జరిగిన ఈ ఆత్మీయ కలయిక తెలంగాణ రాజకీయాల్లో సరికొత్త సమీకరణాలకు నాంది పలికింది.

వివరాలు 2వ పేజీలో

## కమీషన్ల కోసమే కాళేశ్వరం రిపేర్లు!

రియల్ ఎస్టేట్ కోసమే ఫ్యూచర్ సిటీ జపం..

**జీహెచ్ఎంసీలో మహా అవినీతి**

రెండున్నరేళ్లు పంటలు ఎండబెట్టి ఇప్పుడు ప్రాజెక్టుపై ప్రేమ వలకబోస్తున్న ప్రభుత్వం

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత



2



## 42 మంది లొంగుబాటు

- అగ్రనేత సోడిమల్ల కేశాలు సరెండర్
- భారీగా ఆయుధాల అప్పగింత
- రూ. 1.93 కోట్ల పునరావాసం, ఆరోగ్య కార్డుల పంపిణీ

2

తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి సమక్షంలో మావోయిస్టు అగ్రనేత సోడిమల్ల కేశాలు సహా 42 మంది మావోయిస్టులు ఆయుధాలతో లొంగిపోయారు. జనజీవన స్రవంతిలో కలిసిన వీరికి ప్రభుత్వం కోటి 93 లక్షల రూపాయల పునరావాస ప్యాకేజీ ప్రకటించింది. ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల నుంచి వచ్చి ఆయుధాలు, బంగారాన్ని పోలీసులకు అప్పగించిన వీరందరికీ ఆరోగ్య కార్డులు కూడా అందజేయనున్నారు.

## పదేళ్లలో తెలంగాణను ఆగం చేశారు



**అబద్ధాలతో ప్రజలను మోసం చేస్తున్న బీఆర్ఎస్ నేతలు**

హరీష్ రావు వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి జూపల్లి కృష్ణారావు

4

## పిచ్చి వాగుడు వాగితే లీగల్ నోటీసులు

సెల్ ఫోన్ల పంపిణీపై దుష్ప్రచారం వద్దు

ఆన్ లైన్ టెండర్లలో ఎక్కడా అవినీతి జరగలేదు

మంత్రి సీతక్క

04

# కమీషన్ల కోసమే కాళేశ్వరం రిపేర్లు!

**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత**

**హైదరాబాద్, ఏప్రిల్ 9 (మనసులో మాట):** కాళేశ్వరం ప్రాజెక్టు మరమ్మతుల నిర్ణయం వెనుక కమీషన్ల ఆశే దాగి ఉందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఆరోపించారు.



ప్రాజెక్టును వినియోగంలోకి తేవడాన్ని తాము స్వాగతిస్తున్నామని, అయితే రెండేళ్లుగా ఎందుకు కాలయాపన చేశారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రెండున్నరేళ్లుగా దారుణంగా వ్యవహరించి పంటలు ఎండబెట్టారని విమర్శించారు.

**అవినీతికి నిలయంగా జీహెచ్ఎంసీ**

మున్సిపల్, అర్బన్ ఫారెస్ట్రీ శాఖల్లో భారీగా అవినీతి జరుగుతోందని కవిత మండిపడ్డారు. జీహెచ్ఎంసీ పాలన 'గుంపు మేస్త్రీ'ల మహా అవినీతిగా మారిందని ఎద్దేవా చేశారు. హెచ్ఎండీఏ పరిధిలో 35 వేల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను అమ్మకానికి పెట్టినా ఆ మొత్తాన్ని నగర అభివృద్ధికి ఉపయోగించడం లేదని ధ్వజమెత్తారు. ప్లానింగ్ డిపార్ట్‌మెంట్‌లో సీఎం దగ్గర బ్యాగులు మోసే వ్యక్తి చెప్పినట్టే పనులు జరుగుతున్నాయని ఆరోపించారు.

**రియల్ ఎస్టేట్ కోసం ఫ్యూచర్ సిటీ**

రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసమే ప్రభుత్వం ఫ్యూచర్ సిటీ పేరుతో హైదరాబాద్‌కు నష్టం చేస్తోందని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. రూ. 1,140 కోట్ల పనులను నామినేషన్ పద్ధతిలో ఇవ్వడం ఆర్థిక శాఖ నిబంధనలకు విరుద్ధమని స్పష్టం చేశారు. ఔటర్ రింగ్ రోడ్డు వ్యవహారంలో గత ప్రభుత్వం ఇచ్చిన కాంట్రాక్టును రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక కూడా ఎలా కొనసాగిస్తున్నారని ప్రశ్నించారు. మహిళా బిల్లు అమలు కాకపోవడంతో మహిళలు నష్టపోయారని, 2027 జనగణన తర్వాత రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. బీసీ రిజర్వేషన్ల కోసం తమ పోరాటం కొనసాగుతుందని తెలిపారు. తెలంగాణ ప్రజల పక్షాన తాను పోరాడుతున్నానని, ఎవరో చెబితే పార్టీ పెట్టే స్థాయిలో తాను లేనని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజల దృష్టికి తీసుకెళ్తామని కవిత పేర్కొన్నారు.

# వారానికో విద్యార్థి బలి

**ప్రభుత్వ బడుల దుస్థితిపై ఆర్ఎస్పీ ఆవేదన**

**హైదరాబాద్, ఏప్రిల్ 9 (మనసులో మాట):** అసమర్థ కాంగ్రెస్ పాలనలో తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి వారం ఒక బిడ్డ చనిపోతున్నారని బీఆర్ఎస్ నాయకుడు ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కార్ ప్రజల ఉసురు తీసుకుంటోందని ఆయన మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రతి వారం ఒక ఆటో డ్రైవర్, ఆరుగురు రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని విమర్శించారు. ప్రతి వారం 17 పాఠశాలలు మూత పడుతున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ పాలకులు ప్రతిరోజూ 25 కోట్ల రూపాయలు తమ జేబుల్లో వేసుకుంటున్నారని ధ్వజమెత్తారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నాదర్‌గుల్‌లో 373 ఎకరాల భూమిని కబ్జా చేశారని ఆరోపించారు. స్థానిక రైతులను ముప్పుతిప్పలు పెడుతున్నారని దుయ్యబట్టారు. అందుకే ప్రజలందరూ మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని తెలిపారు.

# ఉద్వేగభరితంగా ఎర్రవెల్లి భేటీ



**జగిత్యాల, ఏప్రిల్ 9 (మనసులో మాట):** రాష్ట్ర రాజకీయాల్లో అత్యంత కీలక పరిణామం చోటుచేసుకుంది. జగిత్యాల సీనియర్ నేత, మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి ఎట్టకేలకు గులాబీ గూటికి చేరారు. ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో ఆయన భేటీ ఆద్యంతం భావోద్వేగాల మధ్య సాగింది. 'అన్నా.. రాష్ట్రానికి నష్టం జరుగుతున్న ఈ వేళ నన్ను ఆ దేవుడే మీ దగ్గరకు పంపిండు' అంటూ జీవన్ రెడ్డి తీవ్ర ఉద్వేగానికి లోనుకాగా.. కేసీఆర్ ఆయనను ఆప్యాయంగా గుండెలకు హత్తుకున్నారు. రెండేళ్లుగా నియోజకవర్గంలో రగులుతున్న రాజకీయ సందిగ్ధతకు ముగింపు పలుకుతూ జరిగిన ఈ ఆత్మీయ కలయిక తెలంగాణ రాజకీయాల్లో సరికొత్త సమీకరణాలకు నాంది పలికింది.

**కేటీఆర్ సాదర స్వాగతం**

శుక్రవారం నాడు జగిత్యాల నుంచి బయలుదేరి ఎర్రవెల్లి చేరుకున్న జీవన్ రెడ్డి బృందానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్వయంగా పుష్పగుచ్ఛం అందించి సాదరంగా స్వాగతం పలికారు. ఈ కీలక సమావేశంలో మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్, ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎల్. రమణ, ఎమ్మెల్యే డాక్టర్ కే. సంజయ్, మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, మాజీ ఎమ్మెల్యే కే. విద్యాసాగర్ రావు పాల్గొన్నారు. వారితో పాటు పార్టీ ముఖ్య నేతలు గ్యాదరి బాలమల్లు, మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి, జీవన్ రెడ్డి కుమారులు, జగిత్యాల మాజీ జడ్పీ చైర్ పర్సన్ వసంత సురేశ్ దంపతులు ఈ అపూర్వ ఘట్టానికి సాక్షులుగా నిలిచారు.

**కలిసి పనిచేయాల్సిన అవసరం**

నిరంతరం ప్రజలు, రైతుల గురించి ఆలోచించే జీవన్ రెడ్డి.. తెలంగాణ సాధకుడు కేసీఆర్‌ను కలిసిన వెంటనే తన మనసులోని భావాలను పంచుకున్నారు. 'తెలంగాణకు నష్టం జరుగుతున్న సమయంలో మీతో కలిసి పనిచేయాల్సిన అవసరం ఎంతో ఉంది అన్నా.. దేవుడే నన్ను మీ దగ్గరికి పంపించిండు. చాలా గ్యాప్ తర్వాత ఇన్నాళ్లకైనా మీతో కలిసి పనిచేసే అవకాశం రావడం ఎంతో సంతోషంగా వుంది' అంటూ ఆయన ఉద్వేగభరితంగా మాట్లాడారు.

**ఆప్యాయ ఆలింగనం, విందు భోజనం**

జీవన్ రెడ్డి మాటలతో చలించిపోయిన కేసీఆర్ వెంటనే ఆయనను అనునయిస్తూ ఆప్యాయంగా దగ్గరకు తీసుకుని ఆలింగనం చేసుకున్నారు. అనంతరం శాలువాతో సన్మానించి ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ఆ తర్వాత జీవన్ రెడ్డి బృందానికి కేసీఆర్ ప్రత్యేకంగా విందు భోజనం ఏర్పాటు చేసి ఆతిథ్యం ఇచ్చారు. ఈ సమావేశం బీఆర్ఎస్ వర్గాల్లో నూతనోత్సాహాన్ని నింపింది.

# రైతుల కాళ్లు మొక్కి భూసేకరణ

**ఏదుల రిజర్వాయర్ కోసం 73 సార్లు తిరిగా**

**మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

**హైదరాబాద్, ఏప్రిల్ 9 (మనసులో మాట):** ఏదుల రిజర్వాయర్ భూసేకరణ కోసం తాను ఎంతో కష్టపడ్డానని, భూమి ఇవ్వాలని రైతుల కాళ్లు మొక్కుతానని కూడా విజ్ఞప్తి చేసినట్లు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తెలిపారు.



పాలమూరు-రంగారెడ్డిలో భాగమైన ఈ రిజర్వాయర్ కోసం తాను ఒక్కడినే 73 సార్లు వెళ్లి రైతులను కలిశానని గుర్తు చేశారు. ప్రతిసారి రైతులతో ఓపికతో కూర్చొని వారికి నచ్చజెప్పినట్లు పేర్కొన్నారు. ఒక్కో సందర్భంలో రాత్రి 10 గంటల వరకు రైతులతోనే గడిపి వారికి వివరించినట్లు నిరంజన్ రెడ్డి చెప్పారు. వలస పోయిన పాలమూరుకు నీళ్లు వస్తే ప్రాంతం బాగుపడుతుందన్న ఉద్దేశంతో రైతులకు విజ్ఞప్తి చేసి భూసేకరణ చేయించానని వివరించారు. అంత ఓపికగా వ్యవహరించడం వల్లే రైతులు భూములు ఇచ్చారని గుర్తు చేశారు. తాను భూములు తీసుకుంటా అని, రైతులు ఏం చేస్తారంటూ ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడటం సరికాదని నిరంజన్ రెడ్డి హితవు పలికారు. ఆయన తాత వచ్చినా రైతుల నుంచి భూములు లాక్కొని ప్రాజెక్టులు కట్టలేరని స్పష్టం చేశారు. లగచర్లలో భూములు తీసుకోవాలని చూస్తే రేవంత్ రెడ్డికే చెమటలు పట్టేలా అక్కడి రైతులు తిరగబడ్డారని ఎద్దేవా చేశారు. రైతుల తరఫున బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు.

# 42 మంది లొంగుబాటు

## అగ్రనేత సోడిమల్ల కేశాలు సరెండర్

**భారీగా ఆయుధాల అప్పగింత**

**రూ. 1.93 కోట్ల పునరావాసం, ఆరోగ్య కార్డుల పంపిణీ**


**హైదరాబాద్, ఏప్రిల్ 10 (మనసులో మాట):** తెలంగాణ పోలీసుల ఎదుట మావోయిస్టు అగ్రనేత, పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ డిప్యూటీ కమాండర్ సోడిమల్ల కేశాలు లొంగిపోయారు. అతనితోపాటు మొత్తం 42 మంది మావోయిస్టులు సరెండర్ అయ్యారు. ఛత్తీస్‌గఢ్-తెలంగాణ సరిహద్దుల్లోని కర్రెగుట్టల నుంచి వచ్చి వీరంతా ములుగు, భూపాలపల్లి మీదుగా హైదరాబాద్ చేరుకున్నారు. గతంలో హిడ్మా గెరిల్లాను వదిలి వెళ్లిన తర్వాత బెటాలియన్ బాధ్యతలు దేవా, కేశాలుకు అప్పగించారు. కమాండర్ దేవా ఇదివరకే లొంగిపోగా తాజాగా కేశాలు కూడా పోలీసులను ఆశ్రయించారు. ఈ మేరకు డీజీపీ శివధర్ రెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించి వివరాలు వెల్లడించారు. లొంగిపోయిన వారి నుంచి 36 తుపాకులు, ఐదు ఏకే 47లు, నాలుగు ఎస్ఎల్ఆర్లు, 1,007 తూటాలతో పాటు 800 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరి లొంగుబాటుతో పీఎల్జీఏ దాదాపు కనుమరుగైనట్లు ప్రకటించారు.

**పునరావాస ప్యాకేజీ అందజేత**

గత ఏడాదిన్నర కాలంలో 763 మంది మావోయిస్టులు లొంగిపోయినట్లు డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. లొంగిపోయిన వారికి పునరావాస ప్యాకేజీ కింద 1.93 కోట్లు అందజేస్తున్నట్లు వెల్లడించారు. సీఎం ఆదేశాల మేరకు వీరికి ఆరోగ్య కార్డులు కూడా ఇస్తామన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో కూంబింగ్ పెరగడంతో మావోయిస్టులు తెలంగాణ పోలీసులను ఆశ్రయించారని పేర్కొన్నారు. లొంగిపోయిన వారిలో ఎక్కువ మంది ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారే ఉన్నారని, ఒక్కరు మాత్రమే తెలంగాణకు చెందిన వారని తెలిపారు. సెంట్రల్, స్టేట్ కమిటీల్లో ఉన్న మిగిలిన వారు కూడా ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలోకి రావాలని ఈ సందర్భంగా డీజీపీ శివధర్ రెడ్డి పిలుపునిచ్చారు.

# ఆపరేషన్ డ్రగ్ ఫ్రీ సిటీ

- రౌడీషీటర్లకు డ్రగ్ టెస్టులతో విస్తుపోయే నిజాలు
- మత్తుకు బానిసలుగా 75 శాతం మంది నేరగాళ్లు




**హైదరాబాద్, ఏప్రిల్ 9 (మనసులో మాట):** నగరంలో శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పోలీసులు చేపట్టిన 'ఆపరేషన్ డ్రగ్ ఫ్రీ సిటీ' ఇప్పుడు పెను సంచలనం సృష్టిస్తోంది. రౌడీషీటర్ల ఆగడాలకు అడ్డుకట్ట వేసేందుకు నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ తీసుకున్న సాహసోపేత నిర్ణయం ఇప్పుడు నేరగాళ్ల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తోంది. భాగ్యనగరంలో పెరుగుతున్న నేరాలకు మత్తు పదార్థాలే కారణమని గుర్తించిన పోలీసులు రౌడీషీటర్ల పని పట్టేందుకు సరికొత్త వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రౌడీషీటర్లను పిలిపించి వారికి డ్రగ్ కిట్స్ ద్వారా పరీక్షలు నిర్వహించడంతో విస్తుపోయే నిజాలు వెలుగు చూశాయి. సీపీ సజ్జనార్ ఆదేశాలతో రౌడీషీటర్లకు డ్రగ్ టెస్టులు నిర్వహించారు.

## గంజాయికి బానిసలుగా గుర్తింపు

నగరంలో ప్రస్తుతం 1,300 మందికి పైగా రౌడీషీటర్లు ఉండగా వారిలో 250 మందికి పైగా డ్రగ్ టెస్టులు నిర్వహించారు. 190 మందికి గంజాయి పాజిటివ్ వచ్చినట్లు పోలీసులు నిర్ధారించారు. అంటే సుమారు 75 శాతం మంది రౌడీషీటర్లు మత్తుకు బానిసైనట్లు స్పష్టమవుతోంది. ఈ రౌడీషీటర్లకు గంజాయి ఎక్కడి నుంచి సరఫరా అవుతోంది? దీని వెనుక ఉన్న ప్రధాన ముఠాలు ఎవరు? అనే కోణంలో పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. పాజిటివ్ వచ్చిన వారిని వెంటనే రీహ్యాబిటేషన్ కేంద్రాలకు తరలిస్తూనే నగరంలో ఈ మత్తు నెట్‌వర్క్‌ను పూర్తిగా ఛేదించేందుకు పోలీసులు రంగంలోకి దిగారు.

## నేరాల నివారణే లక్ష్యం

నగర ప్రజల భద్రత కోసం ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని పోలీసు ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. నేరస్థులను కేవలం జైలుకు పంపడం ద్వారా మార్పు రాదని సీపీ సజ్జనార్ భావించారు. ఈ సమస్యను మూలాల నుంచి తొలగించాలని నిర్ణయించారు. వెస్ట్ జోన్ పరిధిలో 20 మందికి పాజిటివ్ రావడంతో బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో వారిని ఉంచి విచారిస్తున్నారు. మత్తు పదార్థాల ప్రభావంతో రౌడీషీటర్లు విచక్షణ కోల్పోయి దాడులు, హత్యలు, బెదిరింపులకు పాల్పడుతున్నట్లు పోలీసులు గుర్తించారు. మత్తులో ఉన్నప్పుడు నేరం చేసేందుకు ఏమాత్రం వెనుకాడకపోవడంతో భాగ్యనగరంలో అశాంతి నెలకొంటోంది.

## శాంతి భద్రతలపై పోలీసుల నజర్

హైదరాబాద్ నగరాన్ని డ్రగ్స్ రహితంగా మార్చేందుకు ఈ ఆపరేషన్ నిరంతరం కొనసాగుతుందని పోలీసులు స్పష్టం చేశారు. కేవలం రౌడీషీటర్లే కాకుండా డ్రగ్స్ సరఫరా చేసే పెడ్లర్లపై కఠినమైన పీడీ యాక్ట్ ప్రయోగించేందుకు సిద్ధమవుతున్నారు. నగరంలో శాంతికి విఘాతం కలిగించే వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని పోలీసులు స్పష్టం చేశారు. ముఖ్యంగా యువతను పక్కదారి పట్టిస్తున్న మత్తు మహమ్మారిని అంతం చేసేందుకు ప్రజలు కూడా సహకరించాలని సూచించారు. ఈ భారీ ఆపరేషన్ ద్వారా హైదరాబాద్ పోలీస్ యంత్రాంగం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోంది.

# ఆటోలో యువకుడి అనుమానాస్పద మృతి

**రాడ్డుకు ఉరేసుకున్న స్థితిలో మృతదేహం లభ్యం**

**తమ కొడుకును హత్య చేశారంటూ కుటుంబ సభ్యుల ఆరోపణ**

**సూర్యాపేట, ఏప్రిల్ 9 (మనసులో మాట):** సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం ఎంజీనగర్ తండా శివారులో ఘోర విషాదం చోటుచేసుకుంది. రోడ్డు పక్కన నిలిపి ఉంచిన ఆటోలో రత్నావత్ మణి భార్గవ్ అనే యువకుడు విగతజీవిగా కనిపించడం స్థానికంగా పెను కలకలం రేపింది. ఆటోలోని ఇనుప రాడ్డుకు ఉరివేసుకున్న స్థితిలో ఉన్న మృతదేహాన్ని చూసిన ప్రయాణికులు పోలీసులకు సమాచారం అందించారు. ఈ ఘటన ఆత్మహత్యా లేక ఎవరైనా చంపి ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం చేశారా అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. సమాచారం అందుకున్న వెంటనే సూర్యాపేట పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహం ఆటోలోని ఇనుప రాడ్డుకు వేలాడుతూ ఉండటాన్ని పోలీసులు గుర్తించారు. క్లూస్ టీమ్ రంగంలోకి దిగి వేలిముద్రలు, ఇతర కీలక ఆధారాలను సేకరించింది. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం నివేదిక వస్తేనే మరణానికి గల అసలు కారణాలు తెలుస్తాయని పోలీసులు వెల్లడించారు. మణి భార్గవ్ మరణంపై అతని కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ కొడుకుది ఆత్మహత్య కాదని, దీని వెనుక ఏదో కుట్ర ఉందని వారు ఆరోపించారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పోలీసులు మృతుడి మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకుని కాల్ డేటా రికార్డులను, చివరిగా ఎవరితో మాట్లాడారు అనే విషయాలను పరిశీలిస్తున్నారు. మణి భార్గవ్ మరణ వార్త విన్న అతని తండాలో విషాద ఛాయలు అలముకున్నాయి.

# ఐటీ కారిడార్‌లో కారు బీభత్సం

**పోలీస్ అవుట్‌పోస్టును బలంగా ఢీకొన్న వాహనం**

**కారులో ప్రయాణిస్తున్న వారికి తీవ్ర గాయాలు**




**హైదరాబాద్, ఏప్రిల్ 9 (మనసులో మాట):** హైదరాబాద్ ఐటీ కారిడార్‌లోని గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మసీద్ బండ నుంచి కొండాపూర్ బొటానికల్ గార్డెన్ వైపు వెళ్లే ప్రధాన రహదారిపై ఓ కారు అదుపు తప్పి ట్రాఫిక్ అవుట్‌పోస్టును బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో కారు ముందు భాగం తీవ్రంగా దెబ్బతిని ఇంజిన్ భాగం లోపలికి చొచ్చుకు పోయింది. కారులో ప్రయాణిస్తున్న వారికి తీవ్ర గాయాలవ్వగా వెంటనే వారిని చికిత్స నిమిత్తం సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం వారికి చికిత్స కొనసాగుతోంది. సమాచారం అందుకున్న గచ్చిబౌలి పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలను విశ్లేషిస్తున్నారు. మితిమీరిన వేగమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని పోలీసులు భావిస్తున్నారు. డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నారా అనే కోణంలో విచారణ జరుపుతున్నారు. రక్త నమూనాలను సేకరించి పరీక్షలకు పంపే అవకాశం ఉంది. గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తును వేగవంతం చేశారు. ఇందుకోసం సీసీటీవీ ఫుటేజీని కూడా పరిశీలిస్తున్నారు. ఐటీ కారిడార్ పరిధిలో అర్ధరాత్రి వేళల్లో రోడ్లు ఖాళీగా ఉన్నాయని అతివేగంగా వెళ్లడం ప్రమాదాలకు దారితీస్తోందని పోలీసులు తెలిపారు. గచ్చిబౌలి, కొండాపూర్ వంటి ప్రాంతాల్లో ఎన్ని తనిఖీలు చేస్తున్నా ఇలాంటి ఘటనలు పునరావృతం కావడం ఆందోళన కలిగిస్తోందని అన్నారు. వేగం కంటే ప్రాణం ముఖ్యమని మద్యం సేవించి వాహనాలు నడపవద్దని పోలీసులు సూచించారు.

# తల్లీకూతుళ్ల హత్య కేసు ఛేదన

**కిరాతక భర్తతో పాటు పదిమంది నిందితుల అరెస్ట్**

**ఆడపిల్లలనే కక్షతో స్విమ్మింగ్ పూల్‌లో ముంచి హత్య**

**వరంగల్, ఏప్రిల్ 10 (మనసులో మాట):** రాష్ట్రంలో సంచలనం రేపిన తల్లీకూతుళ్ల హత్య కేసును పోలీసులు ఛేదించారు. భర్త అజారుద్దీన్‌తో పాటు పదిమంది నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఐనవోలు మండలంలో భార్య, ఇద్దరు కూతుళ్లను భర్తే స్విమ్మింగ్ పూల్‌లో నెట్టేసి చంపినట్లు దర్యాప్తులో తేలింది. ఆడపిల్లలే పుడుతున్నారన్న కక్షతో ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు. లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన సిబ్బంది, అబార్షన్లు చేసిన డాక్టర్లను కూడా నిందితులుగా తేల్చారు.

## కొడుకు కోసమే ఘాతుకం

కొడుకు పుట్టాలన్న కోరికతో భార్యకు గతంలోనే రెండు అబార్షన్లు చేయించినట్లు సీపీ సన్‌ప్రీత్ సింగ్ తెలిపారు. ఫరహాత్ మళ్లీ గర్భం దాల్చడంతో ఆడపిల్లే పుడుతుందన్న భయంతో చంపేసినట్లు వివరించారు. నిందితులకు కఠిన శిక్ష పడేలా సెక్షన్లు మార్చి ఫాస్ట్ ట్రాక్ కోర్టుకు సిఫార్సు చేస్తామన్నారు. పరారీలో ఉన్న డాక్టర్లు పూర్ణిమ, రవళి కోసం గాలిస్తున్నారు.

# ప్రభుత్వ బడుల్లో ప్రవేశాలు పెంచాలి

**కారేపల్లి ఎంఈఓ జయరాజు పిలుపు**

**ఖమ్మం, ఏప్రిల్ 10 (మనసులో మాట):** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలు పెంచేందుకు స్థానిక ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని కారేపల్లి ఎంఈఓ జయరాజు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని బొక్కలతండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఐదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రభుత్వ బడుల్లో అర్హత కలిగిన ఉపాధ్యాయుల ద్వారా నాణ్యమైన విద్యా బోధన అందుతుందని చెప్పారు.

## విద్యార్థులకు ప్రభుత్వ కిట్లు

విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుందని ఎంఈఓ తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి 21 రకాల వస్తువులతో కూడిన కిట్లను ప్రభుత్వం అందిస్తుందని వివరించారు. ఉదయం వేళ విద్యార్థులకు అల్పాహారం కూడా ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు శారద, మంగిలాల్, ఉపాధ్యాయులు రజిని పాల్గొన్నారు.

## హెచ్ఐవీ రక్తం ఎక్కింపు ఘటన..
# యువతి ఆత్మహత్య

**పెళ్లి నిరాకరించినందుకు మేనబావ కిరాతకానికి విద్యార్థిని బలి**

**హైదరాబాద్, ఏప్రిల్ 10 (మనసులో మాట):** ప్రేమించిన అమ్మాయికి బలవంతంగా హెచ్ఐవీ రక్తం ఎక్కించిన ఘటనలో బాధితురాలు రమణి (23) మనస్తాపంతో ఆత్మహత్య చేసుకుంది. మేడ్చల్ జిల్లా అన్నోజిగూడలోని రాజీవ్ గృహకల్పలో ఉన్న తన నివాసంలో ఎవరూ లేని సమయంలో ఆమె ఉరివేసుకుని తనువు చాలించింది. తెలుగు రాష్ట్రాల్లో పెను సంచలనం రేపిన ఈ విషాద ఘటన పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన రమణి ఏదులాబాద్‌లోని ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ చదువుతోంది. రమణికి ఆమె సమీప బంధువైన మనోహర్‌తో గతంలో నిశ్చితార్థం జరిగింది. అయితే పెళ్లికి ముందు చేసిన వైద్య పరీక్షల్లో మనోహర్‌కు ఎయిడ్స్ ఉన్నట్లు తేలింది. దీంతో ఆమె కుటుంబ సభ్యులు వివాహాన్ని రద్దు చేశారు. దీనిపై కక్ష పెంచుకున్న మనోహర్ తననే పెళ్లి చేసుకోవాలని వేధించాడు. ఆమె ససేమిరా అనడంతో ఈ ఏడాది మార్చి 11న రమణి ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయం చూసి ఆమెకు బలవంతంగా హెచ్ఐవీ సోకిన రక్తాన్ని శరీరంలోకి ఎక్కించి పారిపోయాడు. ఈ ఘోరానికి పాల్పడిన మనోహర్‌ను పోలీసులు అప్పటికే అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. అయితే ఈ మొత్తం ఉదంతం తన జీవితాన్ని నాశనం చేసిందని, సమాజంలో అవమానంగా భావించిన రమణి తీవ్ర మానసిక వేదనకు గురైంది. ఈ క్రమంలోనే శుక్రవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆత్మహత్యకు పాల్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని విచారణ చేపట్టారు. ఇదొక అత్యంత బాధాకరమైన ఘటనగా స్థానికులు పేర్కొంటున్నారు.

# భార్య హత్య కేసులో భర్తకు జీవిత ఖైదు

**కొత్తగూడెం, ఏప్రిల్ 10 (మనసులో మాట):** భార్యను దారుణంగా హత్య చేసిన కేసులో భర్తకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జీవిత ఖైదు విధిస్తూ శుక్రవారం తీర్పు చెప్పారు. టేకులపల్లి మండలం హనుమతండాకు చెందిన గుగ్లోత్ భాస్కర్ తన భార్య మంగను అనుమానంతో గొంతు నులిమి చంపి బావిలో పడేసినట్లు పోలీసులు దర్యాప్తులో తేల్చారు. నిందితుడిపై నేరం రుజువు కావడంతో కోర్టు ఈ కఠిన శిక్షను ఖరారు చేసింది. వివాహమైనప్పటి నుంచి భాస్కర్ మద్యానికి బానిసై భార్యను తరచూ అనుమానిస్తూ వేధించేవాడు. పెద్దల సమక్షంలో పంచాయితీలు జరిగినప్పటికీ అతని ప్రవర్తనలో మార్పు రాలేదు. 2020 డిసెంబర్ 2న భార్యను చీరతో గొంతు నులిమి హత్య చేశాడు. అనంతరం సాక్ష్యాలను దాచిపెట్టేందుకు మృతదేహాన్ని ఇల్లందు-ఖమ్మం రోడ్డు సమీపంలోని ఒక బావిలో పడేశాడు. ఈ ఘటనపై మృతురాలి సోదరుడు ఈశ్వర్ ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో 18 మంది సాక్షులను విచారించిన న్యాయస్థానం నిందితుడికి ఐపీసీ 302 కింద జీవిత ఖైదు విధిస్తూ వెయ్యి రూపాయల జరిమానా వేసింది. సాక్ష్యాలను నాశనం చేసినందుకు ఐపీసీ 201 కింద మరో మూడేళ్ల జైలు శిక్షతో పాటు వెయ్యి రూపాయల జరిమానా విధించింది. సాక్ష్యాలు లేని కారణంగా రెండో నిందితుడు నరేందర్‌ను నిర్దోషిగా ప్రకటించింది.

# పదేళ్లలో తెలంగాణను ఆగం చేశారు

- అబద్ధాలతో ప్రజలను మోసం చేస్తున్న బీఆర్ఎస్ నేతలు
- హరీష్ రావు వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి జూపల్లి కృష్ణారావు



**హైదరాబాద్, ఏప్రిల్ 10 (మనసులో మాట):** గత ప్రభుత్వ నాయకులకు సరైన ఆలోచన లేక రాష్ట్రానికి తీవ్ర నష్టం చేశారని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆరోపించారు. నీళ్లు లేని చోట ప్రాజెక్టులు కట్టి ధనాన్ని వృథా చేశారని విమర్శించారు. కాళేశ్వరం ఇందుకు నిదర్శనమని అన్నారు. బీఆర్ఎస్ పార్టీకి ధనిక రాష్ట్రం అప్పగిస్తే ఎనిమిది లక్షల కోట్ల రూపాయలు ఎందుకు అప్పు చేశారని ప్రశ్నించారు. పాలమూరు ప్రాజెక్టు కాలువలకు ఇంకా అనుమతులే రాలేదని దుయ్యబట్టారు. ప్రాజెక్టుపై రాజకీయాలు చేస్తోంది బీఆర్ఎస్ నేతలేనని నిలదీశారు.

**అబద్ధాల ప్రాజెక్టు**

పాలమూరు ప్రాజెక్టు 80 శాతం పూర్తయిందన్న హరీష్ రావు మాటల్లో వాస్తవం లేదని మంత్రి స్పష్టం చేశారు. 80 వేల కోట్ల రూపాయల ప్రాజెక్టులో కేవలం 25 వేల కోట్లు ఖర్చు చేసి 80 శాతం పనులు ఎలా పూర్తి చేస్తారని నిలదీశారు. కనీసం కాలువల నిర్మాణం, భూసేకరణ చేపట్టలేదని విమర్శించారు. ఎన్నికల ముందు హడావుడిగా పంపులు ఆన్ చేసి ప్రజలను వంచించారే తప్ప ఒక్క ఎకరానికైనా నీళ్లు ఇవ్వలేదని మండిపడ్డారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ ఏడు వేల కోట్లు ఖర్చు చేస్తే ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎనిమిది వేల మూడు వందల కోట్లు వెచ్చించాయని గుర్తు చేశారు.

**రైతులకు ప్రయోజనం**

గొల్లపల్లి రిజర్వాయర్ భూసేకరణలో కొద్దిమంది రైతులకు నష్టం జరిగినా మెజారిటీ రైతులకు ప్రయోజనం చేకూరుతుందని జూపల్లి తెలిపారు. దాదాపు 97.5 శాతం మంది రైతులకు ఈ ప్రాజెక్టు వల్ల మేలు జరుగుతుందని వివరించారు. అబద్ధాలతో పాలన చేస్తూ ప్రజలను మోసం చేసిన బీఆర్ఎస్ నేతలకు కాలం దగ్గర పడిందని వ్యాఖ్యానించారు.

# పిచ్చి వాగుడు వాగితే లీగల్ నోటీసులు

**సెల్ ఫోన్ల పంపిణీపై దుష్ప్రచారం వద్దు**

**ఆన్ లైన్ టెండర్లలో ఎక్కడా అవినీతి జరగలేదు**

**మంత్రి సీతక్క**

**కొత్తగూడెం, ఏప్రిల్ 10 (మనసులో మాట):** అంగన్‌వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేయడం ఆనందంగా ఉందని మంత్రి సీతక్క అన్నారు. అంగన్‌వాడీలను అమ్మఒడిలా అభివర్ణించిన ఆమె మినీ అంగన్‌వాడీలను కాంగ్రెస్ ప్రభుత్వం అప్‌గ్రేడ్ చేసిందని గుర్తు చేశారు. టీచర్లకు 2 లక్షల రూపాయల రిటైర్మెంట్ బెనిఫిట్లతో పాటు గతంలో లేని విధంగా సెలవులు కూడా ఇస్తున్నామని వెల్లడించారు. అంగన్‌వాడీ కేంద్రాలను ఏర్పాటు చేసిన ఘనత ఇందిరా గాంధీకే దక్కుతుందని ప్రశంసించారు. కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్‌లో అంగన్‌వాడీలకు ఆమె ఫోన్లు పంపిణీ చేశారు.



**అసత్య ప్రచారాలపై ఆగ్రహం**

స్మార్ట్ ఫోన్ల పంపిణీ విషయంలో తనపై వస్తున్న అవినీతి ఆరోపణలను మంత్రి తీవ్రంగా ఖండించారు. కొంతమంది అసత్య ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. ఫోన్ల కొనుగోలు కోసం ప్రభుత్వం ఆన్ లైన్ టెండర్లు వేసిందని ఎక్కడా అక్రమాలు జరగలేదని స్పష్టం చేశారు. కేంద్రం నిబంధనల ప్రకారం 11,600 రూపాయల తక్కువ ధరకే ఫోన్లు ఇస్తున్నామని వివరించారు. తమ ప్రభుత్వం 11 వేలకే ఫోన్లు కొంటే 14 వేలకు కొన్నట్లుగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి చిల్లర రాజకీయాలు చేసే వారికి లీగల్ నోటీసులు ఇస్తామని హెచ్చరించారు. నిజాలు ఉంటే నిరూపించాలని లేకపోతే ఊరుకునేది లేదని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, జారే ఆదినారాయణ, కలెక్టర్ అంకిత్, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

# సెల్ టవర్ బ్యాటరీల దొంగల ముఠా అరెస్ట్

**హసన్‌పర్తి పోలీసుల అదుపులో ఐదుగురు అంతర్రాష్ట్ర నేరగాళ్లు**

**హన్మకొండ, ఏప్రిల్ 10 (మనసులో మాట):** శివారు ప్రాంతాల్లోని సెల్ టవర్ల బ్యాటరీలను దొంగిలిస్తున్న అంతర్రాష్ట్ర ముఠాకు చెందిన ఐదుగురిని హసన్‌పర్తి పోలీసులు అరెస్ట్ చేశారు. మరో ఇద్దరు నిందితులు ప్రస్తుతం పరారీలో ఉన్నారు. వీరి నుంచి ఒక లక్ష 98 వేల రూపాయల విలువైన 144 బ్యాటరీలు, రెండు లక్షల 60 వేల రూపాయల నగదు, రెండు ట్రాలీలు, రెండు ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నల్గొండ జిల్లాకు చెందిన గణేష్, సుధాకర్, శివాజీ, నరసింహ, సురేష్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ అరెస్టు వివరాలను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ వెల్లడించారు.

**వృత్తిని నేరాలకు వాడిన నిందితులు**

ప్రధాన నిందితుడు గణేష్ డ్రైవర్‌గా ఉండగా, సుధాకర్, శివాజీలకు సెల్ టవర్ పనులపై పరిజ్ఞానం ఉండటంతో సులభంగా డబ్బు సంపాదించేందుకు ఈ ముఠాను ఏర్పాటు చేశారు. బ్యాటరీలను తొలగించినా టవర్ పనితీరు దెబ్బతినదని గుర్తించిన వీరు ఈ చోరీలకు అలవాటు పడ్డారు. దొంగిలించిన సొత్తును మహారాష్ట్రలోని గడ్చిరోలిలో విక్రయించేవారు. రాత్రి వేళల్లో చెరువుల్లో చేపలను కూడా దొంగిలించే వీరు.. ఆ సమయంలోనే అనుకూలమైన సెల్ టవర్లను గుర్తించేవారు. వరంగల్ కమిషనరేట్ తో పాటు యాదాద్రి, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో మొత్తం 13 చోరీలకు పాల్పడినట్లు విచారణలో తేలింది.

**నిఘా పెట్టి పట్టుకున్న పోలీసులు**

గత మార్చి 3న అనంతసాగర్ వద్ద 48 బ్యాటరీలు చోరీ కావడంతో డిసిపి దార కవిత ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు దర్యాప్తు చేపట్టాయి. సాంకేతిక పరిజ్ఞానం సాయంతో నిందితుల కదలికలపై నిఘా ఉంచిన పోలీసులు.. శుక్రవారం తెల్లవారుజామున దేవన్నపేట టోల్ గేట్ వద్ద నిందితులను అరెస్ట్ చేశారు. ఈ ఆపరేషన్‌లో ప్రతిభ చూపిన డిసిపి దార కవిత, ఏసిపి ప్రశాంత్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ చేరాలు, ఎస్సైలు దేవేందర్, సుజిత్ రెడ్డి, ఇతర సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.

# మహబూబ్‌నగర్ ఇక మెడికల్ హబ్



- ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులకు ధీటుగా పాలమూరు దవాఖాన అభివృద్ధి
- మహిళా సంఘాలకు హెల్త్ స్క్రీనింగ్, మెగా రక్తదాన శిబిరం ప్రారంభం

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 10 (మనసులో మాట):** మహబూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని దక్షిణ తెలంగాణకు కేంద్ర బిందువుగా, సూపర్ స్పెషాలిటీ రిఫరల్ ఆసుపత్రిగా అభివృద్ధి చేయడమే లక్ష్యమని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రకటించారు. 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ఆరోగ్య వారోత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డితో కలిసి మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం మెడికల్, నర్సింగ్ విద్యార్థులతో మాట్లాడి మౌలిక వసతుల కల్పనపై ఆరా తీశారు. టీచింగ్ హాస్పిటల్ భవనం పనులను జూన్ నాటికి పూర్తి చేసి ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.

### అత్యాధునిక వైద్య సేవలు

మహబూబ్‌నగర్ జిల్లాను వైద్య రంగంలో అగ్రస్థానంలో నిలుపుతామని మంత్రి హామీ ఇచ్చారు. ప్రస్తుతం ఉన్న 21 విభాగాలకు తోడు మరో 14 డిపార్ట్‌మెంట్లను ఏర్పాటు చేసి హైదరాబాద్‌లోని ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులకు ధీటుగా తీర్చిదిద్దుతామన్నారు. నారాయణపేట, వనపర్తి, గద్వాల, నాగర్ కర్నూల్ జిల్లాలకు ఇది ప్రధాన రిఫరల్ సెంటర్‌గా మారుతుందని చెప్పారు. ఎంఆర్ఐ వంటి ఆధునిక వసతులతో పాటు రోబోటిక్ సర్జరీ పరికరాలు, ఆర్గన్ ట్రాన్స్‌ప్లాంట్ సెంటర్ వంటి ప్రత్యేక కేంద్రాలను ఇక్కడ ఏర్పాటు చేస్తామన్నారు. వైద్యుల కొరత లేకుండా 607 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామక ప్రక్రియ సాగుతోందని, 2232 మంది నర్సులను కూడా కొత్తగా నియమిస్తున్నట్లు తెలిపారు.

### మహిళల కోసం పైలెట్ ప్రాజెక్ట్

మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యుల కోసం హెల్త్ స్క్రీనింగ్ పైలెట్ ప్రాజెక్టును పాత పాలమూరు అర్బన్ హెల్త్ సెంటర్‌లో మంత్రి ప్రారంభించారు. ఐదు మండలాల మహిళలకు 30 రకాల వైద్య పరీక్షలు నిర్వహించి హెల్త్ ప్రొఫైల్ తయారు చేస్తామని వివరించారు. ప్రతి 35 కిలోమీటర్లకు ఒక ట్రామా కేర్ సెంటర్, ప్రతి 25 కిలోమీటర్లకు ఒక డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. సామాన్యులకు నాణ్యమైన వైద్యం అందించడంలో రాజీ పడబోమన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఖుష్బు గుప్తా, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మేయర్ మమత, అదనపు కలెక్టర్లు మధుసూదన్ నాయక్, హరిప్రియ తదితరులు పాల్గొన్నారు.

# జాకొర, చందూర్ ఎత్తిపోతల ట్రయల్ రన్ సక్సెస్

**పది వేల ఎకరాలకు సాగునీరు.. 106 కోట్లతో భారీ ప్రాజెక్టు**

**పంపు మోటార్లను పరిశీలించిన పోచారం శ్రీనివాస్ రెడ్డి**

**జాకొర, ఏప్రిల్ 10 (మనసులో మాట):** బాన్సువాడ నియోజకవర్గ పరిధిలోని నిజాంసాగర్ నాన్ కమాండ్ ఏరియా రైతులకు తీపి కబురు అందింది. సుమారు 10 వేల ఎకరాలకు సాగు నీరు అందించడమే లక్ష్యంగా 106 కోట్ల రూపాయలతో నిర్మించిన వర్ని మండలం జాకొర, చందూర్ ఎత్తిపోతల పథకాల పంపు మోటార్ల ట్రయల్ రన్‌ను శుక్రవారం విజయవంతంగా నిర్వహించారు. ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని పనుల తీరును స్వయంగా పరిశీలించారు.

### త్వరలోనే సాగునీటి విడుదల

త్వరలోనే ఈ ప్రాజెక్టులను ప్రారంభించి రైతులకు నీటిని విడుదల చేస్తామని అధికారులు తెలిపారు. రాష్ట్ర



ప్రభుత్వ ఎత్తిపోతల పథకాల సలహాదారులు పెంటారెడ్డి, ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్ ఈ ట్రయల్ రన్‌లో పాల్గొని సాంకేతిక అంశాలను పర్యవేక్షించారు. వర్ని, చందూర్ మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు భారీ సంఖ్యలో తరలివచ్చి హర్షం వ్యక్తం చేశారు. ప్రాజెక్టు అందుబాటులోకి రావడం వల్ల ఈ ప్రాంత సాగునీటి కష్టాలు తీరుతాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



# రాష్ట్రపతి, ప్రధానితో గవర్నర్ భేటీ

**బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలి ఢిల్లీ పర్యటన**

**రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీకి కృతజ్ఞతలు**

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 10 (మనసులో మాట):** తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా శుక్రవారం ఢిల్లీలో రాష్ట్రపతి, ప్రధానిని కలుసుకున్నారు. రాష్ట్ర గవర్నర్‌గా నియమితులైన తర్వాత ఆయన తొలిసారి ఢిల్లీ పర్యటనకు వెళ్లారు. రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ముర్మును కలిశారు. తనను గవర్నర్‌గా నియమించి పనిచేసే అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ప్రధాని మోదీతో కూడా ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ గవర్నర్‌కు అభినందనలు తెలిపారు. రాష్ట్ర ప్రగతికి సంబంధించిన పలు అంశాలను వారు చర్చించినట్లు సమాచారం.

# ఇన్‌స్టా పరిచయంతో బాలికపై లైంగిక దాడి

**కాచిగూడలో 13 ఏళ్ల చిన్నారిపై దారుణం**

**నిందితుడైన 15 ఏళ్ల బాలుడు అరెస్ట్**

**హైదరాబాద్, ఏప్రిల్ 10 (మనసులో మాట):** నగరంలోని కాచిగూడలో దారుణం చోటు చేసుకుంది. 13 ఏళ్ల బాలికపై 15 ఏళ్ల బాలుడు లైంగికదాడికి పాల్పడ్డాడు. ఇన్‌స్టాగ్రామ్‌లో బాలికకు పరిచయమైన నిందితుడు ఆమెతో స్నేహం పెంచుకొని ఈ ఘాతుకానికి ఒడిగట్టాడు. ఈ కేసులో బాలుడిని అరెస్టు చేసిన పోలీసులు అతడిని జువైనల్ హోమ్‌కు తరలించారు. సోషల్ మీడియాలో అపరిచితులతో స్నేహం చేసే విషయంలో అప్రమత్తంగా ఉండాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

# తెలంగాణ కొత్త బాస్‌గా సీవీ ఆనంద్?

**తుది దశకు రాష్ట్ర డీజీపీ నియామక ప్రక్రియ**

**పదవీ విరమణ చేయనున్న ఇన్-చార్జ్ డీజీపీ శివధర్ రెడ్డి**

**హైదరాబాద్, ఏప్రిల్ 10 (మనసులో మాట):** తెలంగాణ రాష్ట్రానికి కొత్త పోలీస్ బాస్ నియామక ప్రక్రియ తుది దశకు చేరుకుంది. 1991 బ్యాచ్‌కు చెందిన సీనియర్ ఐపీఎస్ అధికారి సీవీ ఆనంద్ రాష్ట్ర తదుపరి పూర్తిస్థాయి డీజీపీగా బాధ్యతలు చేపట్టే అవకాశాలు పుష్కలంగా ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం ఇన్-చార్జ్ డీజీపీగా కొనసాగుతున్న బి. శివధర్ రెడ్డి ఈ నెల 31న పదవీ విరమణ చేయనున్నారు. ఆ స్థానంలో శాశ్వత ప్రాతిపదికన కొత్త అధికారిని నియమించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. యూపీఎస్సీ సిఫార్సు చేసిన ముగ్గురు అధికారుల జాబితాలో సీవీ ఆనంద్‌తో పాటు వినాయక ప్రభాకర్ ఆప్టే, సౌమ్య మిశ్రాల పేర్లు ఉన్నాయి.

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొగ్గు



ప్రస్తుత డీజీపీ శివధర్ రెడ్డి పేరు సిఫార్సు జాబితాలో లేకపోవడంతో ఆయన పదవీ విరమణ అనివార్యం కాగా.. సీనియారిటీ, రాష్ట్రంలో పనిచేసిన అనుభవం దృష్ట్యా సీవీ ఆనంద్ పేరుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. గతంలో రెండుసార్లు అవకాశం చేజారినప్పటికీ ఈసారి సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం ఆయన నియమితులయ్యే అవకాశం ఉంది. ఈ నియామకానికి సంబంధించిన అధికారిక ఉత్తర్వులు ఈ నెల 14 తర్వాత వెలువడే సూచనలు కనిపిస్తున్నాయి. ఒకవేళ సీవీ ఆనంద్ బాధ్యతలు చేపడితే ఆయన పదవీ కాలం 2028 మే వరకు ఉంటుంది. మరోవైపు హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఒక మహిళా డీజీ స్థాయి అధికారిని నియమించాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఏప్రిల్ 13 నాటికి డీజీపీ నియామకంపై తుది నిర్ణయం వెలువడనుంది.

# కేబుల్ జర్నలిస్టుల అక్రిడిటేషన్లకు దరఖాస్తులు

**ఈ నెల 17 లోపు దరఖాస్తు చేసుకోవాలని కమిషనర్ సూచన**

**కావాల్సిన పత్రాలతో వెంటనే దరఖాస్తు చేసుకోవాలని ప్రకటన**

**హైదరాబాద్, ఏప్రిల్ 10 (మనసులో మాట):** కేబుల్ న్యూస్ ఛానల్ జర్నలిస్టులు రాష్ట్ర, జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డులు పొందటానికి వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ సిహెచ్ ప్రియాంక ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ నగర కేంద్రంగా స్టూడియోలు కలిగి స్థానికంగా, జిల్లాలలో ప్రసారాలు అందించే ఛానళ్లు రాష్ట్ర, జిల్లా స్థాయిలో కార్డులు పొందటానికి, జిల్లా స్థాయిలో స్టూడియోలు ఉన్నవారు ఆయా జిల్లాల్లో కార్డులు పొందటానికి నేరుగా ఈ నెల 17 వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

**కావాల్సిన పత్రాలు ఇవే**

దరఖాస్తులో ఛానల్ పేరు, స్టూడియో చిరునామాతో పాటు ఎమ్ఐబి సర్టిఫికెట్, లేబర్ లైసెన్స్, ఎమ్ఎస్ఓలతో చేసుకున్న ఛానల్ ప్లేస్‌మెంట్ అగ్రిమెంట్ల కాపీలను జతచేసి దరఖాస్తు చేసుకోవాలని స్పష్టం చేశారు. అర్హత గల ఛానళ్లకు రాష్ట్ర, జిల్లా స్థాయిలో అక్రిడిటేషన్లు జారీ చేస్తామని వివరించారు.

# యోగాతోనే మానసిక ప్రశాంతత

**యోగాను దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలి: కలెక్టర్ రాహుల్ శర్మ**

**భూపాలపల్లి, ఏప్రిల్ 10 (మనసులో మాట):** యోగా సాధన ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య వారోత్సవం, హోమియోపతి దేని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని ఇల్లందు క్లబ్‌లో ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో యోగా సెషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా హోమియోపతి వైద్య విధాన పితామహుడు డాక్టర్ క్రిస్టియన్ ఫ్రెడ్రిక్ సామ్యూయెల్ హానెమాన్ 271వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు.

**యోగాతో ఒత్తిడికి చెక్**

కలెక్టర్ మాట్లాడుతూ ఒత్తిడి జయించడానికి యోగా అద్భుతమైన సాధనమని తెలిపారు. ప్రజలు ప్రతిరోజూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకుని క్రమం తప్పక సాధన చేయాలని సూచించారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన పెంపొందడంతో పాటు ఆయుష్ సేవలు ప్రజలకు మరింత చేరువవుతాయని పేర్కొన్నారు. ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ఆరోగ్య వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు చిన్నతనం నుంచే ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. ఒత్తిడి లేని జీవనం సాగించేందుకు యోగా చక్కగా పనిచేస్తుందని వెల్లడించారు. ఆయుష్ వైద్య విధానాల ప్రాముఖ్యతను వివరించారు. యోగా సెషన్ అనంతరం ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు.

# నందిమేడారంలో సామాజిక ఆరోగ్య కేంద్రం

- పేదలకు నాణ్యమైన వైద్యం అందించడమే ప్రభుత్వ ధ్యేయం
- రూ. 5.75 కోట్లతో కార్పొరేట్ స్థాయి సౌకర్యాల కల్పన
- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**ధర్మారం, ఏప్రిల్ 10 (మనసులో మాట):** పేద ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలను చేరువ చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శుక్రవారం ధర్మారం మండలం నందిమేడారం గ్రామంలో 575 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి ఆయన ప్రారంభించారు. గ్రామీణ ప్రాంత ప్రజలు వైద్యం కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా వారి ఇంటి వద్దనే కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలనే సంకల్పంతో ఈ కేంద్రాన్ని అందుబాటులోకి తెచ్చామన్నారు.

**స్థలదాతకు ప్రత్యేక ధన్యవాదాలు**

ఈ ఆరోగ్య కేంద్రం ఏర్పాటుకు అవసరమైన నిధులు, పరికరాల కోసం తాను నిరంతరం ఆరోగ్య శాఖ మంత్రితో మాట్లాడి మంజూరు చేయించానని మంత్రి తెలిపారు. ఆసుపత్రి భవన నిర్మాణం కోసం ఉచితంగా స్థలాన్ని ఇచ్చిన కీర్తిశేషులు మురళీధర్ రావు కుటుంబ సభ్యులకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి ఆర్థికంగా ఇబ్బంది పడకుండా ప్రభుత్వం కల్పిస్తున్న ఈ ఉచిత సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆసుపత్రిలో ఎప్పటికప్పుడు పరిశుభ్రత పాటించాలని అధికారులను ఆదేశించారు.

**వైద్య సేవల్లో రాజీ పడం**

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యాధునిక వైద్య పరికరాలు, మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించడంలో రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. నందిమేడారం ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండి సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రూప్ లా నాయక్, సర్పంచ్ వీర్ పాల్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షాల బురద రాజకీయం సాగదు

- రైతును రాజు చేయడమే మా ప్రభుత్వ సంకల్పం
- రూ. 20,670 కోట్ల రుణమాఫీతో చరిత్ర సృష్టించాం - మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**ఖమ్మం, ఏప్రిల్ 10 (మనసులో మాట):** ప్రతిపక్షానికి చెందిన కొంతమంది తమకు అంటిన బురదను అధికార పార్టీకి అంటించాలని చూస్తున్నారని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. ఎన్ని కారుకూతలు కూసినా భవిష్యత్తులో ఇందిరమ్మ ప్రభుత్వాన్ని ప్రజలు దీవించడానికి సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. శుక్రవారం ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం చేగొమ్మలో 1.52 కోట్లతో నిర్మించిన ప్యాక్స్ గోదాములను ప్రారంభించారు. అలాగే మండలంలో 191 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ. 58.58 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు.

**రైతు సంక్షేమమే ప్రథమ లక్ష్యం**

ఎవరు ఎన్ని అవాకులు చవాకులు పేలినా ఈ ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని, వారం రోజుల్లోనే వారి ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామని తెలిపారు. నాలుగు నెలల్లోనే రూ. 20,670 కోట్ల మేర రుణమాఫీ చేసి చరిత్ర సృష్టించామన్నారు. ఎకరానికి రూ. 12 వేలు అందిస్తూనే, సన్న వడ్లకు రూ. 500 బోనస్ ఇస్తున్నామని వెల్లడించారు. రైతును రాజు చేయడమే ప్రభుత్వ ప్రధాన సంకల్పమని మంత్రి పునరుద్ఘాటించారు.

**భూ భారతితో కొత్త వెలుగులు**

ధరణితో రైతులు ఎన్నో ఇబ్బందులు పడ్డారని, అందుకే భూ భారతిని తీసుకువచ్చామని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా 3.80 లక్షల మందికి పాస్ పుస్తకాలు అందజేశామన్నారు. అనంతరం వెంకటాపురంలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్న ఆయన, అర్హులైన ప్రతి పేదవాడికి సొంతింటి కల నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సీపీ సునీల్ దత్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# దోమలపై సుధీర్ రెడ్డి యుద్ధం



- నూతన ఫాగింగ్ యంత్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే
- ప్రజా ఆరోగ్యంపై ప్రభుత్వ నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహం

**ఎల్బీనగర్, ఏప్రిల్ 9 (మనసులో మాట):** ఎల్బీనగర్ మున్సిపల్ కార్యాలయంలో నూతన ఫాగింగ్ యంత్రాలను ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ప్రారంభించారు. నియోజకవర్గ ప్రజలు దోమల వల్ల ఇబ్బందులు పడుతున్నారని గుర్తించి "దోమలపై యుద్ధం" కార్యక్రమాన్ని చేపట్టారు. తన పిలుపు మేరకు అభిమానులు సొంత నిధులతో యంత్రాలు కొనుగోలు చేసి సాయంత్రం వేళల్లో ఫాగింగ్ చేస్తున్నారని తెలిపారు.

## గత ప్రభుత్వ చర్యలు

బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేటీఆర్ సూచనలతో ప్రజల సమస్యలపై ముందుచూపుతో పనిచేశామని చెప్పారు. చెరువుల్లో గుర్రపుడెక్క నివారణకు డ్రోన్స్ సహాయంతో ప్రయోగాలు చేసి సఫలమయ్యామన్నారు. దోమల లార్వాను అరికట్టడానికి వందలాది గంబూజియా చేప పిల్లలను చెరువుల్లోకి వదిలామని గుర్తు చేశారు. డ్రోన్లతో చెరువు మధ్యలోకి వెళ్లి మందులు చల్లడం జరిగిందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ప్రజా ఆరోగ్యంపై దృష్టి పెట్టకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. చెరువుల్లో గుర్రపుడెక్కను తొలగించకుండా చోద్యం చూస్తోందన్నారు. ప్రజలు విష జ్వరాలతో బాధపడుతున్నా స్పందన లేదని విమర్శించారు. దోమల దండయాత్ర వల్ల మలేరియా, డెంగీ వస్తాయని ప్రజలు భయపడుతున్నారని ఆక్రోశం వెలిబుచ్చారు. గద్దల్లా పీక్కుతింటున్న దోమలపై యుద్ధం ప్రకటించాల్సిన ఆవశ్యకత ఉందని పిలుపునిచ్చారు.

## పోరాట ఫలితం

ఆయిల్ బాల్స్, గంబూజియా చేపల ప్రస్తావన లేకుండా ప్రభుత్వం వ్యవహరిస్తోందని హెచ్చరించారు. సుధీర్ రెడ్డి చేస్తున్న పోరాటం వల్లే ప్రభుత్వంలో చలనం వచ్చి డివిజన్‌కు ఒక ఫాగింగ్ యంత్రం కేటాయించారని ప్రజలు హర్షిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, డిప్యూటీ కమిషనర్లు, ఎంటమాలజీ సిబ్బంది పాల్గొన్నారు.

# స్మశాన వాటిక అభివృద్ధి పనుల పరిశీలన

**రూ. 6 కోట్ల వ్యయంతో పనుల నిర్వహణ**

**నాణ్యతతో వేగంగా పూర్తి చేయాలన్న నవజీవన్ రెడ్డి**



**ఎల్బీనగర్, ఏప్రిల్ 9 (మనసులో మాట):** హయత్ నగర్ డివిజన్ బంజారా కాలనీలోని హిందూ స్మశాన వాటికలో సుమారు 6 కోట్ల రూపాయల వ్యయంతో చేపడుతున్న అభివృద్ధి పనులను తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి స్వయంగా పరిశీలించారు. పనుల పురోగతి, నాణ్యతపై సమగ్రంగా తనిఖీ చేసి పనులు మరింత వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని పేర్కొన్నారు.

## మౌలిక వసతులపై దృష్టి

స్మశాన వాటికలో అంతర్గత రహదారులు, విద్యుత్ దీపాలు, తాగునీటి సదుపాయం, శుభ్రత నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రజలు ఇబ్బందులు లేకుండా వినియోగించుకునేలా సమగ్ర అభివృద్ధి జరగాలని అన్నారు. స్థానిక ప్రజల అవసరాలకు అనుగుణంగా పనులు చేపట్టడం ముఖ్యమని అభిప్రాయపడ్డారు. అభివృద్ధి పనులు నిర్ణీత సమయానికి పూర్తి అయ్యేలా సంబంధిత వారంతా కృషి చేయాలని సూచించారు.



# ప్రజా పక్షపాతి సీపీఐకి అండగా నిలవండి

**ఆర్కే నగర్‌లో ముమ్మరంగా సామూహిక విరాళాల సేకరణ**

**పార్టీ బలోపేతానికి సహకరించాలని నేతల విన్నపం**

**రంగారెడ్డి, ఏప్రిల్ 9 (మనసులో మాట):** త్యాగాల పార్టీకి చేయూతనివ్వాలని ఇంటింటికి సీపీఐ కార్యక్రమంలో భాగంగా ఆర్కే నగర్ శాఖలో సామూహిక విరాళాల సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి పాల్గొని ప్రసంగించారు. పార్టీ బలోపేతం కోసం ప్రజలు తమ వంతు సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బతి లక్ష్మణ్, అబ్దుల్లాపూర్ మెట్ మండల కార్యదర్శి అజ్మీరా హరిసింగ్ నాయక్ పాల్గొన్నారు. వీరితో పాటు ఆర్కే నగర్ శాఖ కార్యదర్శి భైరగోని రాజు గౌడ్, సహాయ కార్యదర్శి పేరాల గోపి, సీనియర్ నాయకులు కారంపొడి నర్సింహా, ఉప్పలయ్య, మల్లేష్, శోభన్, నర్సింహా హాజరయ్యారు. జమీల, శ్రీలత, మల్లేశ్వరి, గంగ, శైలజ, పద్మ, వెంకటమ్మ, ఎల్లేష్, నర్సింగ్ రావు, భవాని, దుర్గ, లక్ష్మి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఇండోర్ స్టేడియం పనులు వేగవంతం చేయాలి

**కాటారంలో నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్ రాహుల్ శర్మ**

**జాప్యంపై అసంతృప్తి.. గుత్తేదారును మార్చాలని ఆదేశం**

**భూపాలపల్లి, ఏప్రిల్ 10 (మనసులో మాట):** కాటారం మండల కేంద్రంలో నిర్మిస్తున్న ఇండోర్ స్టేడియం పనులను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శుక్రవారం అధికారులతో కలిసి పరిశీలించారు. స్టేడియం పనులు నత్తనడకన సాగడంపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణానికి అవసరమైన నిధులను వెంటనే మంజూరు చేస్తామని భరోసా ఇచ్చారు.

## గుత్తేదారుకు హెచ్చరిక

పనుల వేగంలో మార్పు రాకపోతే ప్రస్తుత గుత్తేదారుకు నోటీసు ఇచ్చి బాధ్యతల నుంచి తప్పించాలని కలెక్టర్ సూచించారు. కొత్త గుత్తేదారుకు పనులు అప్పగించి వానకాలం లోపు నిర్మాణం పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అనంతరం కాటారంలోని ఆర్టీసీ బస్ షెల్టర్ స్థలాన్ని సందర్శించి తహశీల్దార్ నుంచి వివరాలు సేకరించారు. అక్కడ బస్సులు నిలిపేలా త్వరలోనే ఆర్టీసీ అధికారులతో సమావేశం నిర్వహించి తగిన ఆదేశాలు ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, జిల్లా యువజన క్రీడల అధికారి రఘు, తహశీల్దార్ నాగరాజు, ఎంపీడీఓ బాబు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. పనుల నాణ్యత విషయంలో రాజీ పడకుండా నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# వడ్డేపల్లి బండ్‌పై అభివృద్ధి పనుల పరిశీలన

**హనుమకొండ, ఏప్రిల్ 10 (మనసులో మాట):** అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ (యూపీహెచ్‌సీ) నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని హనుమకొండ జిల్లా కలెక్టర్, బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ పరిధిలోని 60వ డివిజన్ వడ్డేపల్లి ప్రాంతంలో ఆమె క్షేత్రస్థాయిలో పర్యటించారు. అభివృద్ధి పనులు, శానిటేషన్ పరిస్థితులతో పాటు వడ్డేపల్లి బండ్‌పై సాగుతున్న పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. నిర్మాణంలో ఉన్న హెల్త్ సెంటర్ పనుల పురోగతిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కేంద్రాన్ని త్వరగా పూర్తి చేసి ప్రజలకు వైద్య సేవలు అందించాలని స్పష్టం చేశారు. అలాగే వడ్డేపల్లిలోని పబ్లిక్ టాయిలెట్లను ఆకస్మికంగా తనిఖీ చేసి వాటి నిర్వహణను పరిశీలించారు. శానిటేషన్ విషయంలో ఎలాంటి అశ్రద్ధ వహించవద్దని సిబ్బందిని ఆదేశించారు.

## ఈట్ స్ట్రీట్ పనులు పూర్తి చేయాలి

వడ్డేపల్లి బండ్‌పై జరుగుతున్న ఈట్ స్ట్రీట్ పనులను పరిశీలించిన కలెక్టర్, వీటిని ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. సివిల్, హార్టికల్చర్ పనులను సమాంతరంగా వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ అభినవ్ భాస్కర్, అధికారులు రాజారెడ్డి, అప్పయ్య, రవి కుమార్ పాల్గొన్నారు.





# శాతవాహన వర్సిటీలో వేధింపులు ఆపాలి

**నక్సలైట్ల పేరుతో దళిత ప్రొఫెసర్, విద్యార్థిపై అసత్య ప్రచారాలు వద్దు**

**యూనివర్సిటీ స్వయం ప్రతిపత్తిని కాపాడాలన్న విద్యా పరిరక్షణ కమిటీ**

**హైదరాబాద్, ఏప్రిల్ 9 (మనసులో మాట):** శాతవాహన యూనివర్సిటీలో దళిత ప్రొఫెసర్ సూరేపల్లి సుజాత, దళిత విద్యార్థి కరికే మహేష్‌లను అర్బన్ నక్సలైట్లుగా చిత్రీకరించి వేధించడాన్ని తక్షణమే ఆపివేయాలని తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ప్రొఫెసర్ కె. చక్రధరరావు, ప్రొఫెసర్ జి. హరగోపాల్, ప్రొఫెసర్ కె. లక్ష్మీనారాయణలు ఒక ప్రకటన విడుదల చేశారు. కొంతమంది విద్యార్థులు ఏ ఆధారాలు లేకుండా వీరిపై కలెక్టరుకు, ఎంపీలకు ఫిర్యాదులు చేస్తూ అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

**కక్షపూరిత చర్యలు వద్దు**

అన్ని అర్హతలు ఉండి బాధ్యతలు నిర్వహిస్తున్న దళిత మహిళా ప్రొఫెసర్ ను పదవుల నుండి తొలగించడం కక్షపూరిత చర్య అని వారు పేర్కొన్నారు. ఈ పరిణామాల వల్ల గ్రామీణ, దళిత, ఆదివాసీ విద్యార్థులు చదువుకునే వర్సిటీలో అకాడమిక్ వాతావరణం కలుషితమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. యూనివర్సిటీ స్వయం ప్రతిపత్తి దెబ్బతింటున్నా వైస్ ఛాన్సలర్ మౌనంగా ఉండటం సరికాదన్నారు. మత ఉన్మాదం పెరుగుతున్న ఈ కాలంలో అణగారిన వర్గాల మహిళా ప్రొఫెసర్ ను వేధించడం పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత పాలన యంత్రాంగానికి ఉందని స్పష్టం చేశారు. ఇప్పటికైనా నిరాధారమైన ఆరోపణలు, వేధింపులు మానుకోవాలని సూచించారు. యూనివర్సిటీ స్వయం ప్రతిపత్తిని, విద్యా విషయక స్వేచ్ఛను కాపాడాలని వైస్ ఛాన్సలర్ కు విన్నవించారు.

# నేడు లేదా రేపు ఇంటర్ ఫలితాలు

**హైదరాబాద్, ఏప్రిల్ 10 (మనసులో మాట):** తెలంగాణ ఇంటర్మీడియట్ ఫలితాల విడుదలపై నెలకొన్న ఉత్కంఠకు తెరపడనుంది. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం రాష్ట్ర విద్యాశాఖ ఏప్రిల్ 12న ఆదివారం ఫలితాలను వెల్లడించేందుకు రంగం సిద్ధం చేసినప్పటికీ.. పలు జాతీయ స్థాయి నివేదికల ప్రకారం ఒక రోజు ముందే అంటే ఏప్రిల్ 11న శనివారం కూడా ఫలితాలు వచ్చే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది. ఈ ఏడాది ఫిబ్రవరి 26 నుంచి మార్చి 18 వరకు జరిగిన వార్షిక పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 9.9 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరాల ఫలితాలను ఒకేసారి విడుదల చేసేందుకు బోర్డు అన్ని కసరత్తులు పూర్తి చేసింది. హాల్ టికెట్ నంబర్‌ను నమోదు చేసి మార్కుల మెమోను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

# కుమ్మరికుంట, బాతుల చెరువు పరిశీలన

- చెరువుల అభివృద్ధి, సుందరీకరణపై అధికారుల సమీక్ష
- కట్టపై రోడ్డు నిర్మాణం, పార్కు అభివృద్ధికి హామీ



**ఎల్బీనగర్, ఏప్రిల్ 9 (మనసులో మాట):** ఉమ్మడి హయత్ నగర్ లోని కుమ్మరి కుంట, బాతుల చెరువుల అభివృద్ధిపై క్షేత్ర స్థాయి పరిశీలన నిర్వహించారు. మధు యాష్కి గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యదర్శి గజ్జి భాస్కర్ యాదవ్, జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ఐఏఎస్, ఇరిగేషన్ ఈఈ రామకృష్ణ చెరువులను సందర్శించారు. కుమ్మరి కుంట కట్టపై రోడ్డు నిర్మాణం, బాతుల చెరువు సుందరీకరణ కోసం జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించారు. ఇరిగేషన్ శాఖ అనుమతి పత్రం ఇచ్చిన వెంటనే రోడ్డు పనులు చేపడతామని హామీ ఇచ్చారు. బాతుల చెరువు వద్ద వాకింగ్ ట్రాక్, ఆహ్లాదకరమైన పార్కును ఏర్పాటు చేస్తామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ ఎంఆర్ఓ, డిప్యూటీ కమిషనర్, ఎస్ఈ, సర్వేయర్, టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.




# సీపీఐ పార్టీకి చేయూతనివ్వండి

**రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి పిలుపు**

**కుంట్లూర్ లో ముమ్మరంగా సామూహిక విరాళాల సేకరణ**

**రంగారెడ్డి, ఏప్రిల్ 9 (మనసులో మాట):** పోరాటాల పార్టీగా గుర్తింపు పొందిన సీపీఐ పార్టీకి ప్రతి ఒక్కరూ చేయూతనివ్వాలని ఆ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి కోరారు. అబ్దుల్లాపూర్ మెట్టు మండలం కుంట్లూర్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటికీ విరాళాల సేకరణలో ఆయన పాల్గొన్నారు. షాప్ టూ షాప్ తిరుగుతూ పార్టీ బలోపేతం కోసం సామూహికంగా నిధులు సేకరించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కార్యదర్శి ముత్యాల యాదిరెడ్డితో పాటు జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బతి లక్ష్మణ్, మండల కార్యదర్శి అజ్మీర హరిసింగ్ నాయక్ పాల్గొన్నారు. బీ ఓ సీ జిల్లా అధ్యక్షులు దాసరి ప్రసాద్, శాఖ కార్యదర్శి బిక్షం నాయక్, సహాయ కార్యదర్శి రామ్ రెడ్డి, కొండల్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. పద్మ, పొన్నాల యాదగిరి, బాల్ రెడ్డి, ఆమనగంటి వెంకన్న, ఆవుల యాదగిరి, మధు, వినోద్ నాయక్, వి రమేష్, లక్కీ సహా పలువురు ప్రజా సంఘాల నాయకులు పాల్గొని విరాళాల సేకరణను విజయవంతం చేశారు.

# న్యూట్రల్ రసాయన పరిశ్రమలో భారీ అగ్నిప్రమాదం

**మూడు కోట్ల మేర ఆస్తి నష్టం.. తప్పిన ప్రాణాపాయం**

**సాల్వెంట్ డిస్టిలేషన్ సమయంలో పెరిగిన ఒత్తిడి**

**పటాన్ చెరు (జిన్నారం), ఏప్రిల్ 10 (మనసులో మాట):** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం గడ్డపోతారం పారిశ్రామికవాడలో ఉన్న న్యూట్రల్ రసాయన పరిశ్రమలో శుక్రవారం మధ్యాహ్నం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో కార్మికులు భయాందోళనలతో బయటకు పరుగులు తీశారు. పరిశ్రమ పరిసరాల్లో దట్టమైన పొగలు వ్యాపించడంతో స్థానిక ప్రజలు భీతిల్లారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది మూడు ఫైర్ ఇంజన్లతో గంటల పాటు శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు. సకాలంలో స్పందించడంతో మంటలు ఇతర పరిశ్రమలకు వ్యాపించకుండా అరికట్టగలిగారు.

**మూడు కోట్ల ఆస్తి నష్టం**

యంత్రాల్లో ఒత్తిడి పెరగడం వల్లే ప్రమాదం జరిగి ఉండవచ్చని పరిశ్రమ ఎండి మల్లికార్జున్ రెడ్డి తెలిపారు. ఈ ఘటనలో యంత్రాలు, ముడి సరుకు, రసాయనాలు పూర్తిగా దగ్ధమై సుమారు మూడు కోట్ల రూపాయల ఆస్తి నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. కార్మికులు అప్రమత్తంగా ఉండటంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. బొల్లారం సీఐ రవీందర్ రెడ్డి, జిన్నారం తహసిల్దార్ దేవదాస్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. పోలీసులు కేసు నమోదు చేసి ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేపట్టారు.

